

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

శుక్రవారం 12-12-2025 పేజీలు : 21


## కనకమ్మ ఉత్సవంలో

# పోటెత్తిన జనసంద్రం





- శ్రీ కనకమలక్ష్మీ అమ్మవారి మూడో గురువారం పూజలు
- తరలివచ్చిన వేలాది మంది భక్తులు ● భారీగా క్యూ లైన్లు
- రాత్రి 10 గంటల వరకు కొనసాగిన రద్దీ
- నేరుగా సిపి బందోబస్తు ఏర్పాట్ల పర్యవేక్షణ

3వ పేజీలో



● మైనర్ విద్యార్థిపై టీచర్ దష్టికం ● తట్లు వచ్చే విధంగా చితకబాదిన టీచర్..! ● గట్టిగా నిలదీయడంతో ఎవరికి చెప్పొద్దని విజ్ఞప్తి ● నవంబర్ లో జరిగిన ఘటన..ఆలస్యంగా వెలుగులోకి ● గురువారం పోలీసులను ఆశ్రయించిన తల్లిదండ్రులు - క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్న పెందుర్తి సీఐ సతీష్

2వ పేజీలో






## చైల్డ్ హోం విద్యార్థిపై

# కర్కశం...!

## విహార యాత్రల్లో

# విషాదం



- కారు ప్రమాదంలో గీతం విద్యార్థి మృతి..!
- ఇద్దరు పరిస్థితి విషమం

(వార్త 2వ పేజీలో)




3 లో

# పర్యావరణహిత ప్లాన్

■ జీవవైవిధ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళిక ■ అన్ని వనరులు వినియోగించుకునేలా వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ ■ అభ్యంతరాల్లో 09 శాతం జీవవైవిధ్యానికి సంబంధించినవి ■ 54,304 హెక్టార్లని సంరక్షిస్తూ అభివద్ధికి సన్నాహాలు ■ 251.3 కిమీ సముద్ర తీరం వెంబడి అభివద్ధికి బహత్తర ప్రణాళిక ■ 12 శాతం ఉన్న పచ్చదనాన్ని 20 శాతానికి పెంచాలని నిర్ణయం ■ వీకేపీసీపీఐఆర్ కోసం సీఆర్‌జెడ్ జోన్ల మ్యాప్‌లు

## రేపే

# వేవ్స్ 2025

2 లో




## నేడు విశాఖకు సీఎం రాక

2వ పేజీలో

# చైల్డ్ హోం విద్యార్థి పై కర్కశం...!!

**క్రైం బ్యూరో :మేజర్ న్యూస్**

పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు పిల్లల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ వేధిస్తున్న ఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. చిన్నపిల్లలు అని చూడకుండా అధ్యాపకులు వారిపై దాడులు చేస్తున్నారు.ఇటీవల కాలంలో విశాఖలో ఇటువంటి ఘటనలు చాలా జరిగాయి.అటు ప్రభుత్వ స్కూళ్లలోనూ అలాగే ప్రైవేట్ విద్యాసంస్థలలోనే కాదు హాస్టల్స్ లో కూడా ఇటువంటి ఘటనలు జరుగుతూ ఉన్నాయి. యాజమాన్యాలు ఇటువంటి ఘటనలపై సీరియస్ గా స్పందించకపోవడం వల్ల మళ్లీ మళ్లీ అలాంటి ఘటనలే పునరావృతం అవుతున్నాయి. అటు ప్రభుత్వ యంత్రాంగం కూడా సీరియస్గా తీసుకోవడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. తాజాగా పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.చైల్డ్ హోం లో ఓ టీచర్ విద్యార్థి పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ కరెంట్ వైర్ తో చితకబాదిన వైనం వెలుగు చూసింది. దీనిపై విద్యార్థి తల్లిదండ్రులు స్పందించి టీచర్ని గట్టిగా నిలదీసి అడిగేసరికి ఆమె కాళ్ల బేరానికి వచ్చింది.విషయం పెద్దది చేయవద్దు అంటూ తన కెరీర్ పోతుంది అంటూ బ్రతిమాలాడింది.అనే విద్యార్థి వీపు మీద ఎర్రటి తట్లు వచ్చే విధంగా టీచర్ కరెంట్ వైర్ తో కొట్టడం పై తల్లిదండ్రులు ఆగ్రహంగా ఉన్నారు. చదువుకోడానికి పంపిస్తే తమ పిల్లల్ని ఇలా వేధించి చావగొడతారా అంటూ గట్టిగా నిలదీశారు.తప్పు చేయకముందు ఆలోచించాలి చేతిలో అధికారం ఉంది కదా అని తమ కుమారుడు పై ఇష్టానుసారంగా కరెంటు వైర్ తో కొట్టడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. నాయుడు తోట సమీపంలో సేవా సమాజం చిల్డ్రన్స్ హోమ్ హాస్టల్లో పెందుర్తి ప్రాంతానికి చెందిన ఓ బాలుడు ఇక్కడ ఆరో తరగతి చదువుతున్నాడు. అయితే అక్కడ ఉన్న టీచర్ మౌనిక ఆ బాలుడిని పక్కింట్లో దొంగతనం చేసావు అనే అభియోగంతో కరెంటు వైర్ తో ఇష్టం వచ్చినట్లుగా కొట్టింది. తనకు నొప్పిగా ఉంది కొట్టొద్దు టీచర్ అంటూ ఆ బాలుడు మొరపెట్టుకున్నప్పటికీ కూడా ఆ టీచర్ పట్టించుకోకుండా ఆగ్రహంతో రెచ్చిపోయి బాలుడుని చిదగ బాధింది. తమ కుమారుడు వీపు మీద ఎర్రటి తట్లు ఉండడం చూసిన తల్లిదండ్రులు అసలు ఏం జరిగిందని విచారించారు. బాలుడు జరిగిన విషయమంతా చెప్పాడు.దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు హాస్టల్ కొచ్చి టీచర్ ని గట్టిగా నిలదీశారు. తమ కొడుకును ఇలా ఇష్టసారంగా కొడతారా అంటూ ప్రశ్నించారు. అసలు ఏమి జరిగింది అనేది పూర్తిగా విచారించకుండా దొంగతనం దొంగతనం అభియోగంతో తమ కుమారుడిని గట్టిగా కొడతారా అంటూ మండిపడ్డారు. ఆ టీచర్ ప్రవర్తనపై మండపేట కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇరువురిని పిలిపించి విచారిస్తున్నారు.

**- టీచర్ పై చర్యలు తీసుకోవాలి..**

సదరు టీచర్ మౌనికపై చర్యలు తీసుకోవాలని బాలుడు తల్లిదండ్రులు కోరుతున్నారు.మైనర్ బాలుడు అని చూడకుండా వీపు ఎర్రగా కందిపోయే విధంగా కరెంటు వైర్ తో కొట్టడం ఎంతవరకు సబబు అంటూ నిలదీశారు.ఏ టీచర్ అయినా సరే ఇలా విద్యార్థులను కొడతారా అంటూ ప్రశ్నించారు. టీచర్ చేసింది చాలా తప్పు అని చెప్పారు. పూర్తిస్థాయిలో ఎటువంటి విచారణ చేయకుండా కేవలం ఒక అభియోగం మేరకు అది నిజమని నమ్మి తమ కుమారుడి పై దారుణంగా వ్యవహరించిన టీచర్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి అంటూ తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

**- తప్పయింది క్షమించండి..**

తాను చేసిన తప్పుకు క్షమాపణ కోరుతున్నట్లు టీచర్ మౌనిక చెప్పింది.విద్యార్థి చేసిన పని వల్ల తమ హాస్టల్ కి చెడ్డ పేరు వస్తుందని భావించి ఆ విద్యార్థిని దండించడం జరిగిందని తెలియజేసింది. కావాలని ఆ విద్యార్థిని తను విద్యార్థినిని దండించలేదని పేర్కొంది.ఇదివరకు తను ఎప్పుడు ఇలా వ్యవహరించలేదని, విద్యార్థుల పట్ల తాను బాగా ఉండేదాన్ని అని, కానీ ఈసారి ఇలా జరగడం పట్ల తాను బాధపడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. తాను చేసిన తప్పునకు క్షమాపణ కోరుతున్నట్లు వెల్లడించింది. మరోసారి ఇటువంటి ఘటన పునరావృతం కాకుండా చూసుకుంటానని పేర్కొనడం జరిగింది.

**-పోలీసులు విచారణ..**

పెందుర్తి పోలీస్ స్టేషన్లో ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ కొనసాగుతుంది.జరిగిన సంఘటన పై సీఐ సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరు వర్గాలను పిలిపించి పోలీసులు మాట్లాడుతున్నారు. ఇప్పటికే బాలుడు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసుల టీచర్ మౌనికను పిలిపించి విచారిస్తున్నారు. దండన పేరుతో విద్యార్థులపై ఇలా కర్కశంగా వ్యవహరించడం సరైంది కాదంటూ పోలీసులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం కేసు పోలీసు విచారణలో ఉంది.మైనర్ బాలుడు పై ఇంత దారుణ దష్టికం ఒడి గట్టిన టీచర్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విహారయాత్రలో విషాదం..!

**- బ్రిడ్జిని ఢీకొన్న కారు**

**- అల్లూరి జిల్లా హుకుంపేట మండలం**

**- రాళ్లగడ్డ బ్రిడ్జి వద్ద జరిగిన ఘటన**



**సాగర్ నగర్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం రాళ్లగడ్డ బ్రిడ్జి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగం పెను ప్రమాదం కు దారితీసింది.సరదాగా గడుపుదామని వెళ్లిన స్నేహితుల్లో తీవ్ర విషాదం నెలకొంది.వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యింది ఈ ఘటనలో నెల్లూరు జిల్లాకు చెందిన రుద్ర అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రుద్ర గీతం యూనివర్సిటీలో విద్యా భ్యాసం కొనసాగిస్తున్నట్టు సమాచారం కారులో మొత్తం ఐదుగురు ప్రయాణికులు ఉండగా.వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది తీవ్ర గాయాలతో ఉన్న బాధితుల ను సమీప ఆసుపత్రికి తర లించారు ప్రమాద స్థలానికి చేరుకున్న డీఎస్పీ,సీఐ సన్యాసినాయుడు,ఎస్సై సూర్యనారాయణ దర్యాప్తు చేపట్టారు ప్రమాదానికి గల కారణాలు పరిశీలిస్తున్నారు.

# నేడు విశాఖకు సీఎం రాక

**- కాగ్నిజెంట్ సహా 9 ఐటీ కంపెనీలకు శంకుస్థాపన**

**- విశాఖ ఎకనామిక్ రీజియన్ సమావేశానికి హాజరు కానున్న సీఎం**

**విశాఖ సిటీ, డిసెంబరు 11, మేజర్‌న్యూస్:** విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. విశాఖలోని కాపులుప్పాడ సమీపంలోని ఐటీ హిల్స్ వద్ద అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ కంపెనీ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన, కార్యకలాపాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. రేపు ఉదయం ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి ఐటీ జోన్ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సొల్యూషన్స్ సంస్థ కార్యకలాపాలను సీఎం లాంఛనంగా ప్రారంభించనున్నారు. మరోవైపు ఇదే సమయంలో మంత్రి లోకేష్ ఐటీ హిల్స్ లో మరో 8 సంస్థలకు కేటాయించిన స్థలాల్లో ఒకేసారి నూతన కార్యాలయాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ప్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు విశాఖలో కార్యకలాపాలు త్వరలో ప్రారంభించనున్నాయి. కాగ్నిజెంట్ సహా ఈ సంస్థలు రూ.3,740 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనున్నాయి. 41,700 మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకూ 9 జిల్లాల సమగ్ర అభివృద్ధి రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ ఇతర అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించనున్నారు. 9 జిల్లాల అధికారులు, మంత్రులు ప్రజాప్రతినిధులు, నిపుణులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

# రేపే వేవ్స్ 2025

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** దేశ నిర్మాణంలో క్రీడలు ముఖ్య భూమిక పోషిస్తాయని క్రీడా భారతి జాతీయ కార్యదర్శి ప్రసాద్ మహంకార్ అన్నారు. క్రీడల ద్వారానే నవ సమాజ స్థాపన అవుతుందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ క్రీడా పాలన బిల్లు - డోపింగ్ వ్యతిరేక సవరణ బిల్లు అంశంపై ఆంధ్ర విశ్వ కళా పరిషత్ కెమిస్ట్రీ ప్రయోగశాల మందిరంలో క్రీడా భారతి రాష్ట్ర శాఖ, విశాఖ విభాగం గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2025 ఆగస్టు నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుపై క్రీడా నిపుణులు, క్రీడాకారులు అనుబంధ విభాగాల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. పోర్టు సిటీ విశాఖపట్నంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. క్రీడల ద్వారా స్థాపన సాధ్యపడుతుందని ప్రసాద్ స్పష్టం చేశారు. క్రీడా భారతి రాష్ట్ర అధ్యక్షులు, ఒలింపియన్ ఎం.వి. మాణిక్యాలు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పటిష్టమైన వ్యవస్థ ఉన్నప్పుడే క్రీడాకారులు తయారు అవుతారని అన్నారు. పాఠశాల స్థాయిలో వ్యాయామ విద్యను తప్పని సరిగా అమలు చేయాలని ఆయన కోరారు. ద్రోణాచార్య పురస్కార గ్రహీత ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ వ్యాయామ విద్య, క్రీడారంగం రెండూ ఒక తాటి మీద తీసుకొచ్చినప్పుడే అత్యుత్తమమైన క్రీడాకారులు తయారు అవుతారని చెప్పారు. లోపాలను సరి చేసుకుని ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో ఈ బిల్లును ప్రవేశపెట్టిందని తెలిపారు. దీనిని కచ్చితంగా అమలు చేసే విధంగా క్రీడా సంఘాలు, అధికారులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఆత్మీయ అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ జి. జనార్దనరావు మాట్లాడుతూ చాలా కాలం తర్వాత కేంద్ర ప్రభుత్వం క్రీడా పాలన బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో క్రీడా వ్యవస్థ పటిష్టతకు ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్జున అవార్డు గ్రహీత ఎన్ . లక్ష్మి మాట్లాడుతూ నేటి తరానికి ఈ క్రీడా బిల్లు ఎంతగానో ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. అర్జున అవార్డు సీరం జయరాం మాట్లాడుతూ క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేయవలసిన అవసరం ఉందని అన్నారు. క్షేత్ర స్థాయి నుండి ఇది అమలు చేయడం ద్వారా క్రీడాకారులకు డైట్ సమస్య రాదని ఆయన పేర్కొన్నారు.ద్రోణాచార్య పురస్కార గ్రహీత ఐ.. వెంకటేశ్వర రావు ఈ బిల్లును స్వాగతించారు. శాప్ డైరెక్టర్, డబల్ ఒలింపియన్ ఈ. రజిని మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో నూతన క్రీడా పాలనా బిల్లును తీసుకువచ్చిందని అన్నారు. దీనిని అమలు చేయడం ద్వారా 2036 లో మన దేశంలో జరిగే ఒలింపిక్స్ కు ఉత్తమమైన క్రీడాకారులను ఎంపిక చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆత్మీయ అతిథిగా హాజరైన ఆంధ్ర విశ్వ కళా పరిషత్ వ్యాయామ క్రీడా విభాగం కార్యదర్శి ఆచార్య ఎన్. విజయ మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ క్రీడా పాలన బిల్లులో చిన్న లోపాలను సవరించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నాగనబోయిన నాగేశ్వరరావు వ్యాఖ్యతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత ఎన్. ఉషా, ది ఒలింపిక్ అసోసియేషన్ విశాఖపట్నం కార్యదర్శి కంచరాన సూర్య నారాయణ ప్రియ అతిథులుగా హాజరయ్యారు. క్రీడా భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వేణుగోపాలరావు, సిహెచ్. ప్రసాద్ రాజు, సహాయ కార్యదర్శులు పి .గణేష్, ఎం. సురేంద్ర రెడ్డి విశాఖపట్నం విభాగం కార్యదర్శి ఆర్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన నగరానికి చెందిన క్రీడాకారుల తల్లిదండ్రులను క్రీడాభారతి ఘనంగా సత్కరించింది. సత్కారం పొందిన వారిలో ఒలింపియన్, అథ్లెట్ జ్యోతి ఎర్రాజీ, పోతనపల్లి యశ్విత, క్రికెటర్ శబ్నం, వాలీబాల్ నందమూరి మౌర్య, స్కేటింగ్ ఆకుల సాయి సంహిత పిల్లా హరి కమల్ నాయుడు ఉన్నారు.

# కనకమ్మ ఉత్సవంలో పోటెత్తిన జనసంద్రం

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

విశాఖ బురుజుపేట లో కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, మూడో గురువారం ఉత్సవాలు వైభవంగా జరిగాయి.నవంబర్ 21 నుండి డిసెంబర్ 19 వరకు ఈ నెలరోజుల ఉత్సవాలు కొనసాగునున్నాయి. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు.మూడో గురువారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, వేదసభ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

### కల్పవల్లీ దర్శన భాగ్యం కు వేలాదిగా తరలివచ్చిన భక్తులు..

రెండవ గురువారం నాడు అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.బుధవారం అర్ధరాత్రి నుంచే భక్తుల రద్దీ మొదలయ్యింది.ఇక గురువారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు విశేషంగా భక్తులు రావడం జరిగింది.రాత్రి 10 గంటల వరకు కూడా భక్తుల రద్దీ కొనసాగింది.విశాఖ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి అలాగే ఒరిస్సా రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఎక్కువగా మహిళ భక్తులు రావడం జరిగింది.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ముందస్తు చర్యలు తీసుకుంది.అలాగే నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి నేతృత్వంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.ట్రాఫిక్ నకు అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకున్నారు.ఎక్కడ ఎటువంటి పొరపాట్లు లేకుండా యంత్రాంగం మొత్తం జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగింది.పిల్లల తో పాటు మహిళలు, వృద్ధులు ఎక్కువగా అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. రెండవ గురువారం అత్యంత ఘనంగా అమ్మవారి పూజలు కొనసాగాయి.

### క్యూ లైన్,భద్రత ను పర్యవేక్షించిన సిపి..

అమ్మవారి మార్గశిర మాసం మొదలు నుండి ఆలయ బద్రత బందోబస్తు పై సీపీ దృష్టి సారించారు.మూడో గురువారం నాడు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి నేరుగా ఆలయం వద్దకు వచ్చి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఊహించిన దాని కంటే భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సీపీ సూచించారు.గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది.ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.క్యూలైన్లలో తోపులాటలు జరగకుండా అలాగే ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.

### భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు..

అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు మెరుగైన సదుపాయాలు కల్పించారు.ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.క్యూ లైన్ లో సజావుగా వెళ్ళేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.ప్రతి ఒక్కరికి అమ్మవారి దర్శనం కలిగేలా చర్యలు చేపట్టారు.దీంతో బుధవారం అర్ధరాత్రి నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు రావడం ప్రారంభమైంది.స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు తొలి పూజ



చేయడం జరిగింది.దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం క్యూలు కట్టారు. కోరిన వరాలు తీర్చే దేవతగా కొలిచే అమ్మవారు దర్శన భాగ్యం తమకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని భక్తులు తెలియజేస్తున్నారు.

# పర్యావరణహిత 'ప్లాన్'

**విశాఖపట్నం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** 'ప్రకృతి మనకు ఎన్నో ఇచ్చింది.. తిరిగి ఇచ్చెయ్యాలి.. లేదంటే.. మనుగడ కష్టమైపోతుంది.' ఈ మాటల్నే ప్రామాణికంగా వీఎంఆర్‌డీఏ మాస్టర్‌ప్లాన్‌ని రూపొందించింది. నియంత్రణ లేని తీరులో ప్రకృతి వనరుల దుర్వినియోగంతో సగటు మనిషి జీవనానికి అండగా నిలిచే జీవవైవిధ్య వ్యవస్థ ఛిద్రమవుతోంది. వికసిస్తున్న నాగరికత.. విస్తరిస్తోన్న సాంకేతికత కారణంగా.. భవిష్యత్తులో జీవ వైవిధ్యం మరింత ప్రమాదంలో పడే అవకాశముంది. అందుకే.. ఈ ముప్పుని దృష్టిలో పెట్టుకున్న వీఎంఆర్‌డీఏ.. మాస్టర్‌ప్లాన్‌-2041లో పర్యావరణాన్ని బేరీజు వేసుకుంటూ.. అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించింది. అభ్యంతరాల స్వీకరణ తర్వాత.. వాటికి అనుగుణంగా మార్పులు చేర్పులు చేసినా... నగరీకరణ జరుగుతున్న సమయంలో ఎక్కడా జీవవైవిధ్యానికి ముప్పు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.తుది దశకు మాస్టర్‌ప్లాన్ వాతావరణాన్ని సంరక్షించుకుంటే.. భవిష్యత్తు తరాలకు అసలైన నగరీకరణ సంపదని అందించగలమంటూ వినూత్న కార్యచరణ రూపొందించుకుంది వీఎంఆర్‌డీఏ. మెట్రో నగరాన్ని చుట్టుముడుతున్న సమస్యలకు పరిష్కార మార్గాల్ని అన్వేషిస్తూ.. విశాఖపట్నం మెట్రో పాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ బృహత్తర ప్రణాళిక-2041ను సిద్ధం చేసే పనిలో ఉంది. వాస్తవానిక వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్లాన్ సిద్ధమైంది. కానీ దానిపై ఆరోపణలు రావడంతో మరోసారి అభ్యంతరాలను స్వీకరించారు. వాటిపై ఇప్పటికే సమాలోచనలు చేస్తున్నారు. వచ్చిన అభ్యంతరాల్లో కొన్ని జీవవైవిధ్య పరిరక్షణకు సంబంధించినవి ఉన్నాయి. వీటిని సానుకూలంగా పరిష్కరించే విషయంపై వీఎంఆర్‌డీఏ అధికారులు ఆలోచన చేస్తున్నారు. ప్రకృతి సమతౌల్యత కోల్పోతే లక్షల జీవరాశుల సంతతి అంతరించిపోయే ప్రమాదం ఉన్నందున భవిష్యత్తు తరాలకు వెలకట్టలేని జీవవైవిధ్యాన్ని సంరక్షించే బాధ్యతని వీఎంఆర్‌డీఏ భుజానికెత్తుకుంది. అటవీప్రాంతంతో పాటు సముద్రతీరం, నదులు, మడఅడవులు, తూర్పు కనుమల సంరక్షణతో కూడిన పర్యావరణ పరిరక్షణకు వివిధ అంశాలతో కూడిన ప్రణాళికని మాస్టర్‌ప్లాన్‌లో రూపొందించింది. వీఎంఆర్‌డీఏ పరిధిలో 1,230 చ.కి.మీ మేర ఉన్న సహజసిద్ధమైన తూర్పుకనుమలు, కొండ ప్రాంతాల్ని కూడా సంరక్షించడం వీఎంఆర్‌డీఏ ముందున్న అతి పెద్ద సవాలుగా మాస్టర్‌ప్లాన్‌లో పేర్కొన్నారు.

### 54,304 హెక్టార్ల అడవులు.. 250 కిమీ సాగర తీరం..

వీఎంఆర్‌డీఏ పరిధిలో మొత్తం 54,304 హెక్టార్ల సువిశాల అటవీ ప్రాంతం ఉంది. వీఎంఆర్‌డీఏ భూవినియోగంలో వినోదం, అటవీ, కొండల పరిధిలో ఉన్న మొత్తం 12 శాతం పచ్చదనం పరచుకుంది. సరస్సులు, నదుల చుట్టూ ఉన్న తోటల్ని పరిగణనలోకి తీసుకుంటే మొత్తం 17 శాతం పచ్చదనం ఉంది. ఇది రాష్ట్ర, జాతీయ సగటు కంటే చాలా తక్కువగా ఉందని మాస్టర్‌ప్లాన్ ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే.. ఉన్న వనరుల్ని కాపాడుకుంటూ.. కొత్త అటవీ ప్రాంతాన్ని సష్టించాలని మాస్టర్‌ప్లాన్‌లో స్పష్టం చేశారు. దీంతో పాటు 251.3 కిమీ మేర తీర ప్రాంతం ఉంది. మడఅడవులు, నదులు, నీటి వనరులు, బహిరంగ ప్రదేశాలు, విభిన్న పర్యావరణ పరిస్థితుల్ని పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. తీర ప్రాంత పర్యాటకం, మత్స్యకార కార్యకలాపాలు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మాస్టర్‌ప్లాన్ పెద్దపీట వేసింది. తప్పనిసరిగా ఓపెన్, గ్రీన్ బఫర్ జోన్‌ల పేరుతో చెరువులు, కందకాలు సంరక్షించే బాధ్యత కూడా ఉందని వీఎంఆర్‌డీఏ భావిస్తోంది.

### ఒడిదుడుకులకు అనుగుణంగా ప్రణాళికలు..

భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నివాస ప్రణాళికలు అభివృద్ధి చేయనుంది. విశాఖ తీరం, సమీప ప్రాంతాల్లో ఇప్పటి వరకూ గత వందేళ్ల కాలంలో 9 తుపానులు తీరం దాటినట్లు గణాంకాలు చెబుతున్నాయి. తుఫాన్లు ముప్పు వీఎంఆర్‌డీఏ పరిధిలో చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో దానికనుగుణంగా నివాస సామర్థ్యంపైనే దృష్టిసారించింది. సీఆర్‌జెడ్ నిబంధనలకు అనుగుణంగా అధ్యయనం చేసి ప్లాన్‌లో క్రోడీకరించారు. రిస్క్ జోన్లలో తక్కువ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తూ.. మిగిలిన జోన్లపై ప్రత్యేక వ్యవస్థల్ని పొందుపరిచారు. పర్యావరణ సమతుల్యతని కాపాడుతూ.. బృహత్తర ప్రణాళికని రూపొందించింది.

వీకేపీసీపీఐఆర్ అభివృద్ధికి జోన్ల మ్యాప్‌లు..

ప్రకృతిని సంరక్షిస్తూ.. ప్రకృతితో సామరస్యంగా జీవించడం అనే ప్రణాళిక సూత్రంతో మాస్టర్ ప్లాన్-2041ని గతంలోనే రూపొందించారు. రెండు దశాబ్దాల తర్వాత ప్రస్తుత పరిస్థితుల్ని బేరీజు వేసుకొని జీవవైవిధ్యానికి ఎలాంటి ముప్పు తలెత్తనుంది, దాన్ని అధిగమిస్తూ.. అభివృద్ధి ఆలోచనలు ఎలా చేయాలనేదానిపై సుదీర్ఘ కసరత్తు చేశారు. ముఖ్యంగా తీరం వెంబడి చేపట్టాల్సిన అభివృద్ధిపై ప్రత్యేక వ్యవస్థని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న నాలుగు కేటగిరీల్లోని సీఆర్‌జెడ్ నిబంధనలతో పాటు నేషనల్ ఓషనోగ్రఫీ నిబంధనల ప్రకారం విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం, కెమికల్స్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (వీకేపీసీపీఐఆర్) అభివృద్ధి కోసం సీఆర్‌జెడ్ జోన్ల మ్యాప్‌లు కూడా సిద్ధం చేశారు. నాగరికత పెరుగుతున్న కొద్దీ.. భూతాపాన్ని నియంత్రించేవిధంగా ఆలోచనలు చేస్తూ.. జీవవైవిధ్యాన్ని పరిరక్షించేలా ప్లాన్ సిద్ధం చేశారు.

వీఎంఆర్‌డీఏ పరిధిలో..

మొత్తం అటవీ విస్తీర్ణం : 54,304 హెక్టార్లు, విశాఖపట్నం జిల్లాలో అటవీ విస్తీర్ణం: 38,455.22 హెక్టార్లు, విజయనగరం జిల్లాలో అటవీ విస్తీర్ణం : తూర్పు కనుమలు విస్తరించిన ప్రాంతం : 15,848.57 హెక్టార్లు, మొత్తం వృక్షజాతులు : 526, మడ అడవుల్లో ఉన్న వృక్షజాతులు : 86 రకాలు, క్షీరదాలు : 34 జాతులు, ఉభయచర జాతులు : 10, జంతుజాతులు : 108, సరీసృపాల జాతులు : 22 రకాలు, హేచరీల్లో సాగు చేస్తున్న మత్స్య సంపద : 8 రకాలు(బార్బస్, కార్ప్, క్యాట్‌ఫిష్, ముర్రేల్, కామన్ కార్ప్, ముల్లెట్స్, రొయ్యలు, హిల్సా), వీలభ్యమయ్యే మంచినీటి చేపలు : 18 జాతులు, సముద్రాల్లో లభ్యమయ్యే చేపలు : 62 జాతులు, ఇప్పటి వరకూ వీఎంఆర్‌డీఏ పరిధిలో తీరం దాటిన తుఫాన్ల సంఖ్య : 09, మొత్తం తీర ప్రాంతం : 251.3 కిలోమీటర్లు, తీరం వెంబడి ఉన్న గ్రామాలు : 80, సముద్రంలోకి పారిశ్రామిక వ్యర్థాలు కలుస్తున్న ప్రాంతాలు : 13, సగటు వర్షపాతం : 1000-1200 మి.మీ..




## గోవిందపురంలో మార్గశిర లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు



**పూసపాటిరేగ, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** మండలంలోని గోవిందపురం ప్రసిద్ధ జానకి రామాలయంలో మార్గశిర లక్ష్మీదేవి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ ప్రత్యేక పూజలను మడిపల్లి వెంకటాచారి, మహాలక్ష్మి దంపతులతో పాటు పరిసర గ్రామాలకు మహిళలు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి రవిబాబు శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోవిందపురం మాజీ సర్పంచ్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ జగన్నాథం కూడా పాల్గొన్నారు.

# 18 నుండి భోగాపురంలో డిజిటల్ సమ్మిట్

## – గ్రామీణ విద్యార్థులకు అద్భుత అవకాశం – వేదిక కానున్న మిరాకిల్ సాఫ్ట్వేర్ సిటీ



**భోగాపురం, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** సాంకేతికతలో ప్రపంచ స్థాయి పరిజ్ఞానాన్ని గ్రామీణ విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీ కాన్ఫరెన్స్ 'డిజిటల్ సమ్మిట్ 2025'కి ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనుందని హెచ్‌ఆర్ డైరెక్టర్ రవి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సు డిసెంబర్ 18 నుండి 21వరకు భోగాపురం మండలం మిరాకిల్ సిటీలో జరగనుందన్నారు.

మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీని చేరువ చేయడానికి, వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశంగా మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ భావిస్తోంది. ఇందులో ప్రధానంగా జనరేటివ్ AI, క్లౌడ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి సరికొత్త టెక్నాలజీలపై పరిశ్రమ నిపుణుల ద్వారా లోతైన చర్చలు, పవర్ పాయింట్ సెషన్స్ ఉంటాయన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి సామాజిక సమస్యలకు టెక్నాలజీ ద్వారా పరిష్కారాలను కనుగొనడానికి 24 గంటల హ్యాకథాన్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి హాజరవ్వనున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# మండల కోప్సన్ మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం

## – ప్రతి పక్షం లేక నామినేషన్ పడక వార్ ఒన్ సైడు.!




**మెరకముడిదాం డిసెంబర్ 11మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలంలో కొన్నాళ్లగా ఖాళీగా ఉన్న మండల ప్రాదేశిక కో ఆప్షన్ మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. వైయస్సార్ పార్టీ సానుభూతి పరుడును ఈ పదవి వరించింది.శుక్రవారం జరిగిన మండల కోఆప్షన్ మెంబర్ ఎన్నికలలో ఒకే ఒక్క నామినేషన్ దాఖలుకావడంతో కోకోప్సన్ మెంబర్ ఎన్నిక ఒన్ సైడ్ అయిపోయింది. మండల పరిషత్ బాడీలో 16 మంది ఎంపీటీసీలకు ఉండగా 16కు 16 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారే గెలవడం తో, ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఒక్కరు కూడా లేకపోవడంతో ఈ ఎన్నిక ఒన్ సైడ్ అయిపోయింది. కొన్నాళ్లుగా, కోప్సన్ మెంబర్ ఖాళీగా ఉండడంతో ఎన్నికల ప్రసైడింగ్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి అయిన డి.వి మల్లికార్జున రావు 6న పత్రికా ప్రకటన విడుదల చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ ఎన్నిక మండల పరిషత్ కార్యాలయం మెరకముడిదాం సమావేశ మందిరంలో శుక్రవారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి డి.వి.మల్లిఖార్జున రావు అయిన జిల్లా పంచాయతీ అధికారి వారి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. నిర్ణీత సమయంలో 10 గంటలకు మెరకముడిదాంకు చెందిన షేక్ సుభాన్ పేరును మెరకముడిదాం మండల ప్రాదేశిక సభ్యులు బొనేల గోపి ప్రతిపాదించగా, సోమలింగాపురం మండల ప్రాదేశిక సభ్యులు సిరువూరు. సీతారామ రాజు బలపరచి నామినేషన్ దాఖలు చేశారు. నిర్ణీత సమయంలో ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైంది. స్క్రూటినీ అనంతరం సమర్పించిన పత్రములు సరిగా ఉన్నవని నిర్ధారించి షేక్ సుబాన్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు తాడ్డి. కృష్ణవేణి ,ఉపాధ్యాక్షులు తలచుట్ల. హరిబాబు, కందుల .పార్వతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు, 16 మంది వైయస్సార్ పార్టీ మండల ప్రాదేశిక సభ్యులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ పద్ధతే భవిష్యత్తుకు ఆధారం



**గుర్లడిసెంబర్11 (మేజర్ న్యూస్) :** సేంద్రీయ వ్యవసాయం పద్ధతే భవిష్యత్‌కు ఆధారమని రీజనల్ టెక్నికల్ ప్రతినిధి ప్రకాష్ తెలిపారు. సేంద్రియ వ్యవసాయ శాఖ ఎన్ఎంఎస్ గ్రామంగా భూపాలపురం గ్రామం సెలెక్ట్ చేసారు. గ్రామంలో గురువారం పర్యటించిన ఆయన రైతులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతు ఎస్.నారాయణరావు సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో వరి సాగు చేయడంతో అధిక దిగుబడి సాధించారు. గ్రామంలో కొంతమంది రైతులకు వివరించారు.దీంతో రబీ సీజన్లో దేశి వరి విత్తనాలు వేయుటకు కొంత మంది రైతులు ముందుకు వచ్చారు. దేశీయ వరి విత్తనాలు మైసూర్, మల్లిక. 10.ఎకరాల కుజీబాటలియా10 ఎకరాలు, దాల్వ పంట వేయుటకు 20 మంది రైతులు ముందుకొచ్చారు. ఏంటి వెంకటలక్ష్మి సమక్షంలో విత్తనాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కే.సంతోష్, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకి ధన్యవాదాలు



**చీపురుపల్లి డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి పారిశుద్ధ్య కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన మాటా–మంతి కార్యక్రమంలో శాశ్వత పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కారంలో భాగంగా ట్రెజరీ ద్వారా 010 పద్దు పై నెల నెల జీతాలు చెల్లించే విధంగా సమావేశంలో ప్రకటించడంతో పారిశుద్ధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాశ్వత పారిశుద్ధ్య కార్మికులు మండల అభివృద్ధి అధికారి ఐ.సురేష్‌ని గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సిబ్బంది నాసక రామ్మోహన రావు, సీదర్ల ఈశ్వరరావు, పారిశుద్ధి సిబ్బంది పాల్గొన్నారు.

### బాడంగి పిఎం శ్రీ పాఠశాలకు గౌరవం

## జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు శ్రావణి



**బాడంగి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి క్రీడల్లో దూసుకుపోతున్న బాడంగి విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటారు. పిఎం శ్రీ పాఠశాల, బాడంగి 10వ తరగతి విద్యార్థిని మరదాన శ్రావణి జనవరి 2026లో నాగపూర్‌లో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–19 జాతీయ సాఫ్ట్బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టులో చోటు దక్కించుకుంది.గుంటూరు జిల్లా మోదుకూరు వేదికగా ఈ నెల 6 నుంచి 8 వరకు జరిగిన రాష్ట్రస్థాయి అండర్–19 సాఫ్ట్బాల్ పోటీల్లో శ్రావణి చూపిన ప్రతిభ నిర్వాహకులను మెప్పించింది. అదేవిధంగా ఇదే పాఠశాలకు చెందిన కోరాడ మణికంఠ విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్టేట్ విన్నర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నాడు.వారికి శిక్షణ అందించిన కోచ్‌లు పిడిలు రాము, రత్నాకర్, లోకేష్‌లను గురువారం ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.బాడంగి హై స్కూల్ నుంచి వరుసగా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎదుగుతుండటం స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

## కళాశాల ఆవరణలో చెత్త డంపింగ్.. విద్యార్థులు అవస్థలు



**నెల్లిమర్ల, డిసెంబరు 11, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వారం వద్ద స్థానిక కాలనీ వాసులు డంపింగ్ యార్డుగా మార్చారని ప్రిన్సిపాల్ మజ్జి సత్య నారాయణ వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కళాశాల ఎదురుగా కాలనీ వాసులు చెత్తను డంప్ చేయడం వల్ల అస్తవ్యస్తంగా తయారైందని చెప్పారు. దీంతో దుర్గంధం వెదజల్లి విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, దీనిపై నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్‌కి తెలియజేసినా ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. ఇప్పటికైనా నగరపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

## మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

### – టీడీపీ మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 11: మేజర్ న్యూస్ :** మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని టీడీపీ మహిళా నాయకురాలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొర్నాన రాజ్యలక్ష్మి కోరారు. నగరంలో 39 వ డివిజన్ లో కుసుమ గజపతినగర్ సమీపంలో ఆర్ అండ్ బి అతిథి గృహం దగ్గర హేమ బ్యూటీ మేక్ ఓవర్స్ లేడీస్ బ్యూటీ పార్లర్ ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా ప్రయోజకులను చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా హరే కృష్ణ ఉత్సవం..

**- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బగ్గు : మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన**






**నరసన్నపేట, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఇందిరానగర్ పార్కు స్థలంలో హరే కృష్ణ ప్రచార కేంద్రం నరసన్నపేట వారి ఆధ్వర్యంలో, ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్ సారధ్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించిన "హరే కృష్ణ" ఉత్సవంలో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొని రాధా సమేత శ్రీ కృష్ణ విగ్రహాలకు పూజలు నిర్వహించారు. హరే కృష్ణ ప్రచార సమితి నిర్వహించిన భజనలో భక్తులతో పాటు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట పట్టణ టిడిపి నాయకులు, వైయస్సార్సీపి పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. దీపారాధన తో స్వామిని దర్శించుకున్నారు. గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులందరికీ అల్పాహారం అందించారు. ప్రశాంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, హరే కృష్ణ హరే రామ భక్తి బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు లో దోపిడీకి గురఔతున్న రైతు

**: మాజీ కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ**



**కొత్తూరు, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ ధాన్యం కొనుగోలు లో కూటమి ప్రభుత్వం నిర్ణయాలు వలన రైతులు దళారుల దోపిడీకి గురౌతున్నారని కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ అన్నారు. ఆయన "సూర్య" తో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లో స్పష్టమైన విధానాలు లేకపోవడం వల్ల రైతులు ధాన్యం అమ్మకాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని చింతాడ ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయాల్లో సిబ్బంది ఉదయం సుమారు పది గంటల వరకు రావడం లేదని తమ పేర్లు తో ఏ మిల్లుకు పంపిస్తారో ఆప్ లోడ్ చేసి, దీనితో సహా ధాన్యం లోడు చేసిన జిపియస్ వాహనం ఫొటో నెట్ లో ఆప్ లోడ్ చేయాలన్న నిభందన వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సమయాల్లో నెట్ పనిచేయక పోవడం, తీరా నెట్ పనిచేసినా మిల్లు యజమానులు ధాన్యం అన్ లోడ్ చేయడం లో జాప్యం చేయడం వలన వాహనాలు అద్దె అదనం చెల్లించాల్సి వస్తుందన్నారు. ధాన్యం కొనుగోలులో సరైన విధానం లేకపోవడం వలన గ్రామీణ ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్న పరిష్కరించే వారు లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చింతాడ ఆరోపించారు. ప్రభుత్వం సరైన విధానం అమలు చేయక పోవడం వలన ధాన్యం కొనుగోలులో దళా రుల దోపిడీకి గురఔతున్నారని అన్నారు. ధాన్యం సేకరణ లో మిల్లర్లు తేమ శాతం పేరుతో బస్తా కు రెండు మూడు కిలోలు అధికం గా తీసుకొంటున్నారని ఒక ప్రక్క రైతులు ఆరోపిస్తున్నారని చింతాడ వెల్లడించారు. రైతులు అన్యాయం జరగకుండా ప్రభుత్వం బాధ్యత వహించక పోతే రైతుల పక్షాన తామే పోరాటం చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థ ను ప్రభుత్వం సరిదిద్దాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దత్తు ధర లభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అధికార యంత్రాంగం అదేసిస్తున్న మిల్లర్లు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.

# ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపి నాయకులు

**- స్మశాన వాటిక సమస్య పరిష్కరిస్తున్న అధికారులు**

**- తక్షణమే స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్న బిజెపి నాయకులు**





టెక్కలి మేజర్ న్యూస్:11 మండలంలోని తొలిసూరుపల్లి పంచాయతీకి చెందిన సైనిక్ నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటిక సమస్యపై ఇటీవల బిజెపి నాయకులు ఆర్డీవో ఎం కృష్ణమూర్తిని కలిసి ప్రజలు పడుతున్న కష్టాలు గురించి వివరించారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి బుధవారం మండల సర్వేయర్ బాల రెడ్డి, స్థానిక సర్వే గోవిందు కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెటింగ్ డైరెక్టర్ జర్జాన రాంజీ, అధికారులతో మాట్లాడుతూ అక్కడ పడుతున్న సమస్యల గురించి వివరిస్తూ ముళ్ళ పొదలను తొలగించాలని, స్థలం మొత్తం సర్వే చేపట్టి, స్మశాన స్థలం మొత్తం కంచితో రక్షణ కల్పించాలని కోరారు. దీనిపై అధికారులు తొలుసూరిపల్లి పంచాయతీ సెక్రెటరీ హరి సిబ్బందితో వెంటనే జెసిపి సహాయంతో ముళ్ళ పొదలను తొలగిస్తున్నారు. ఇంతలో ఈ స్మశాన వాటిక స్థలం మొత్తం 0.50 సెంట్లుగా రికార్డులో ఉందని, స్థలంలో ఉన్న మొత్తం ముళ్ళ పొదలను తొలగించాలంటే కొంత సమయం పడుతుందని అధికారులు తెలిపారు. దీనిపై పూర్తి దర్యాప్తు జరిపి స్మశాన వాటిక స్థలం కు సరిహద్దులు వేసి పంచాయితీకి అప్పచెప్పుతామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్న అధికారులకు బిజెపి నాయకులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షులు బూరీ నరేంద్ర, దూపాన రాజకుమార్, జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నీరు.. రోడ్డుపై పారు...

**- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లీక్ అవ్వడంతో ఇబ్బంది స్థానికులు**



**నరసన్నపేట, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శివ నగర కాలనీ జంక్షన్.. టిడిపి సీనియర్ కార్యకర్త గొలివి గణేష్ ఇంటి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఫెయిల్ అయ్యి మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. అంతేకాదు ఈ మురికి నీరు ఇళ్లల్లోకి కూడా ప్రవహించి దుర్గంధ భరితంగా దుర్వాసన వెదజల్లుతుందని భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసినప్పటికీ మొక్కుబడిగా వచ్చి చూసి వెళ్ళిపోతున్నారే తప్ప పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ డ్రైనేజీ ద్వారా వచ్చే మురికి నీటి వలన అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సరే సంబంధిత ఉన్నత అధికారులు, ఉన్నత ప్రజాప్రతినిధులు స్పందించి పరిష్కార మార్గం చూపాలని స్థానికులు కోరుచున్నారు.




# విఈఆర్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖ ఎకనామిక్ రీజియన్ (వి ఇ ఆర్)లో భాగంగా జిల్లాకు ప్రతిపాదించబడిన 12 భారీ ప్రాజెక్టులకు సంబంధించి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ సమీక్ష నిర్వహించారు . విఇఆర్ పరిధిలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయి. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదిత ఏ ఏ ప్రాజెక్టులకు ఏ దశలో ఉన్నది, వాటికి సంబంధించి భూసేకరణ, మౌలిక వసతులు, సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక, అభిప్రాయ వ్యక్తీకరణ తదితర విషయాలను ఏ దశలలో ఉన్నది ప్రాజెక్టుల వారీగా అడిగి తెలుసుకున్నారు. వీటిని త్వరిత గతిని ముందుకు తీసుకెళ్ళుటకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు. ఏ ప్రాజెక్టులు ఎంత ప్రతిపాదిత పెట్టుబడితో వచ్చుటకు అంగీకారం తెలుపుతున్నారు,వాటి వలన చేకూరే ఉపాధి కల్పన అవకాశాలు వాటిని పరిశీలించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, టెక్కలి శ్రీకాకుళం ఆర్డిఓ లు కృష్ణమూర్తి నాయుడు సాయి ప్రత్యూష, ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీ ప్రసన్న ,పరిశ్రమలు, రహదారులు భవనములు, అగ్రికల్చర్, హార్టికల్చర్ పశుసంవర్ధక శాఖ, పొల్యూషన్ కంట్రోల్, బోర్డ్ గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలే విద్యార్థి భవిష్యత్తుకు బలం

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**




**పోలాకి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ మరియు గ్రిగ్ మీట్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్య సాహసాలు నాయకత్వం లక్షణాలు పెంపొందించే శక్తివంతమైన వేదికని కొనియాడారు. మనం నరసన్నపేట నియోజవర్గం నుంచి రాష్ట్ర జాతీయ స్థాయికి వెళ్లే క్రీడాకారులు మరింత సంఖ్యలో రావాలని ఆశిస్తున్నానని తెలియజేశారు. అందుకు అవసరమైన ప్రోత్సాహం, మాలిక వసతులు ప్రభుత్వ అందిస్తుందని ప్రతి విద్యార్థి క్రీడల చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని అన్నారు. అనంతరం విధివిధ ఆటలు పోటీలు పాల్గొనే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, నరసన్నపేట, పోలాకి వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్లు శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రావాడ గణపతిరావు, కాయ రవి, దుంగ సీతారాం, మెండ వేణు, వనమాలి జగదీష్ బాబు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధను కెరీర్ ఎదుగుదలకు ఉపయోగించుకోవాలి




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానం ఎద్కైనా చివరికి కృత్రిమ మేధ (ఎఐ)కూడా మానవ మేధస్సుకు సరిరాదని అయితే ఛాట్‌జిపిటి వంటి కృత్రిమమేధ ఉపకరణాలను యువత గుడ్డిగా అనుసరించకుండా కెరీర్ ఎదుగుదలకు ఉపయోగించు కోవడం ఎలాగో నేర్చుకోవాలని అశోకా విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ డాక్టర్ ధీరజ్ సంఘ్నీ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఏ కోర్సు చదివినా అందులో మూల సూత్రాలపై అవగాహన, పట్టు సాధించినప్పుడే కృత్రిమ మేధ ఐనా, కాలిక్యులేటర్ ఐనా ఎలా ఉపయోగించుకోవాలో తెలుస్తుందన్నారు. గుడ్డిగా ఏ టెక్నాలజీ ని అనుసరించడం వల్ల లాభం ఉండదన్నారు. నవతరం కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటి, డేటా సైన్స్ వంటి ఆధునిక శాస్త్రాలను లోతుగా అర్థం చేసుకుని నైపుణ్యాలు పెంచుకోవాలని ఆయన సూచించారు. గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ సవాళ్ళను ఎదుర్కొని లక్ష్యాలను చేరుకునే సమర్థత, క్రమశిక్షణ నేటి యువత అలవరచుకోవాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం సరైన విధంగా అర్థం చేసుకున్నప్పుడే సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞాన్నాన్ని స్వదేశీయంగా అభివృద్ధి చేయగల నేర్పు యువతకు అలవడుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి టి.ఉమాదేవి కంప్యూటర్ రంగంలో సరికొత్త ఒరవడి సృష్టించిన శాస్త్రవేత్త డాక్టర్ గ్రేస్ హొప్పర్ ను యవత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విజయనగరంలోని వివిధ కళాశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థుల సందేహాలను ముఖ్యఅతిథి నివృత్తి చేశారు.

# జీవీఎంసీ వెబ్ పోర్టల్లో ఆస్తి పన్నుల చెల్లింపు సౌకర్యం

### : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటిపన్ను, ఖాళీస్థలముల పన్ను సులభతరంగా చెల్లింపు చేయుటకు, ప్రజల సౌకర్యార్థం జి.వి.యం.సి వెబ్ పోర్టల్ (జీవీఎంసీ.గవర్నమెంట్.ఇన్) నందు ఆస్తిపన్నుచెల్లింపు చేయుటకు క్రెడిట్/డెబిట్ కార్డులు/ నెట్ బ్యాంకింగ్ / యు.పి.ఐ లేదా యు.పి.ఐ. క్యూఆర్. కోడ్ (భారత్ పే, గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటియం మరియు క్రెడ్ పే) మొదలగు చెల్లింపు మాధ్యమాల ద్వారా ఆస్తిపన్ను చెల్లింపుచేయు సదుపాయం కల్పించడం జరిగిందని కమీషనర్ తెలిపారు. నగరములోని గృహ యజమానులు / ఆస్తిపన్ను చెల్లింపు దారులు ఈ సౌకర్యమును ఉపయోగించుకొని ఎటువంటి భౌతిక ఇబ్బందులు లేకుండా, వారి విలువైన సమయం వృధా కాకుండా, నేరుగా, సులభముగా జీవీఎంసీ కి చెల్లించ వలసిన ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్నులు చెల్లింపు చేయవచ్చు అన్నారు. నగర పరిధిలోని గృహ యజమానులు/ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# వెలంపేట మురికివాడను సందర్శించిన కమిషనర్

### – 50 ఏళ్లు పైబడి నివసిస్తున్నాం ఇండ్లు నిర్మించి, మౌలిక వసతులు కల్పించండని కమిషనర్ను కోరిన నివాసితులు
### – పి పి పి మోడల్ లో బహుళ అంతస్తులు నిర్మించి అందిస్తాం : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** వెలంపేట మురికివాడలోని ప్రజలకు శాశ్వత నివాసం తో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 4వ జోన్ 35వ వార్డు వెలంపేట మురికివాడను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెలంపేటలోని మురికివాడలో నివసిస్తున్న ప్రజలతో మాట్లాడుతూ ఎప్పటినుండి నివాసం ఉంటున్నారని, ఏ ఏ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి ఏఏ పనులు చేస్తున్నారని ఆరా తీశారు. అలాగే వారి నివాసం ఉంటున్న ఇంటి లోపల కమిషనర్ పరిశీలించి, వారి ఆధార కార్డు, చిరునామా, డోర్ నెంబర్ మొదలైనవి పరిశీలించారు. మడగల వెంకయ్యమ్మ అనే వృద్ధురాలను ఎప్పటినుండి మీరు ఇక్కడ నివాసం ఉంటున్నారని కమిషనర్ ఆరా తీయగా, వెలంపేటలో దాదాపు 50 సంవత్సరాలు పైబడి ఇక్కడ జీవనం సాగిస్తున్నామని, ఈ మురికి వాటర్ లో నివసిస్తున్న వారందరూ ఇక్కడే పుట్టి పెరిగారని తెలిపారు. వెలంపేటలో ఎటువంటి మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, కాలువలు మొదలైనవి సరిగా లేవని, అలాగే మాకు ఇదే ప్రాంతంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని కమిషనర్ కు నివాసితులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ వెలంపేట మురికివాడలో దాదాపు 170 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అందరికీ ఇల్లు నిర్మించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చవుతుందని, అందుకు పిపిపి మోడల్ లో బహుళ అంతస్తులు నిర్మించి అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని, అందుకు కొంత సొమ్ము నివాసితులు సమకూర్చుకోవాల్సి ఉన్నందున వారికి బ్యాంకు లోను సదుపాయం ఏర్పాటు చేస్తామని, అందుకు నివాసితులు ముందుకు వస్తే కొంత సొమ్ము బ్యాంకు లోన్ ద్వారా నెలనెలా కట్టవలసి ఉంటుందని తెలపగా నివాసితులు అందుకు అంగీకారం తెలిపారని కమిషనర్ తెలియజేశారు. నివాసితుల యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించి వారికి బ్యాంక్ లోను ఏర్పాటుకు బ్యాంకర్లతో మాట్లాడి సమాచారం సిద్ధం చేయాలని యు సి డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పిఎం సత్యవేణికి కమిషనర్ ఆదేశించారు. ఈ మురికివాడలో బహులంతస్తులో నివాసాల నిర్మాణం చేపట్టేందుకు అంచనాలను సిద్ధం చేయాలని, సంబంధిత ప్రణాళికలను సమర్పించాలని ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజుకు, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ రావుకు కమిషనర్ ఆదేశించారు. నివాసితులలో కొంతమంది వృద్ధులకు ప్రభుత్వ పింఛన్లు అందలేదని కమిషనర్ కు తెలపగా ఆయా వివరాలు సేకరించి పింఛన్ల మంజూరుకు కార్యాచరణ చేపట్టాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో డీసీపీ హరిదాస్, ఏసీబీ ఝాన్సీ లక్ష్మి ఏపిడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో రహదారుల అభివృద్ధికి మున్సిపల్ శాఖ ఆమోదం

### – యాన్యుటి మోడల్ రోడ్ల అభివృద్ధికి రెండవ జోన్ లో కార్యాచరణను ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** యాన్యుటి మోడల్ రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ ఉత్తరవులను జారీ చేసిందని, ఆ దిశగా కార్యాచరణను వెంటనే ప్రారంభించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. గురువారం ఆయన ఆన్యూటీ మోడల్ రోడ్ల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా రెండవ జోన్ పరిధిలో కార్ షెడ్ నుండి పీఎం పాలెం రోడ్డును జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు, జోనర్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఇతర ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో 88.35 కి.మీ. నగర రహదారుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఆమోద ఉత్తర్వులను బుధవారం జారీ చేశారన్నారు . ఈ ప్రాజెక్టు పీపీపీ – హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద, మొత్తం ?306.95 కోట్ల వ్యయంతో, పూర్తిగా జి.వి.ఎం.సి. అంతర్గత ఆదాయ వనరుల ద్వారా అమలు చేయబడనుందని, ఈ ప్రాజెక్టులో ప్రభుత్వ గ్రాంట్ అవసరం ఉండదనికమిషనర్ తెలిపారు. 88.35 కి.మీ. రహదారుల అభివృద్ధి పనులను పీపీపీ మోడల్‌లో అమలు ప్రాజెక్ట్‌కు ట్రాన్సాక్షన్ అడ్వైజర్ , స్వతంత్ర ఇంజనీర్ కన్సల్టెంట్ గా నియమించడానికి అనుమతించిందని,ప్రాజెక్ట్ చెల్లింపుల కోసం ఆస్తిపన్ను ఆదాయాన్ని ప్రత్యేక ఎస్క్రో ఖాతాకు మళ్లించడం. కన్సెషన్ అగ్రిమెంట్ డ్రాఫ్ట్ బిడ్ పత్రాలకు అనుమతి కలదని, బిడ్‌ను విడుదల చేసి, ఫలితాలను కౌన్సిల్/ప్రభుత్వ ఆమోదం కోసం సమర్పించడానికి అనుమతి కలిగిందని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ సూచనలు మేరకు ప్రాజెక్టు సాధ్యత అధ్యయనం, నాణ్యత పరిరక్షణ, రిస్క్ షేరింగ్, ప్రాజెక్టు మానిటరింగ్ వంటి అన్ని అంశాలను కచ్చితంగా అనుసరించి, నగర రహదారి మౌలిక వసతులను ఆధునిక ప్రమాణాలకు తీసుకెళ్లే దిశగా జీవీఎంసీ వేగంగా చర్యలు ప్రారంభిస్తుందన్నారు. విశాఖపట్నం ప్రజలకు ఉన్నత ప్రమాణాల రహదారి సదుపాయాలు అందించడానికి జీవీఎంసీ కట్టుబడి ఉందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ రోడ్ల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా జీవీఎంసీ రెండవ జోన్ పరిధిలో యాన్యుటి మోడల్ రోడ్డు అభివృద్ధికి కార్ షెడ్ జంక్షన్ నుండి పీఎం పాలెం రోడ్డును పరిశీలించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. పీఎం పాలెం ఆఖరి బస్ స్టాప్ వరకు, బాబా కాలేజ్ వరకు, సాయి ప్రియ లేఅవుట్ వరకు మూడు దశలలో 4.6 కిలోమీటర్ల ప్రస్తుతం ఉన్న రోడ్డును అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ రోడ్డు అభివృద్ధిలో రోడ్డు విస్తరణ, సెంటర్ మీడియన్, గ్రీనరీ, రోడ్డు మార్కింగ్ పెయింటింగ్, రోడ్ స్టడ్లు, సైనేజులు, కాలువలు, కాలువల పై కవరింగ్ స్లాబులు, ఫుట్పాతులు, ఎఫ్ ఆర్ పి గ్రేటింగు, కేబుల్ లో కొరకు డక్టులు, స్ట్రీట్ లైటింగ్, బస్టాప్లు, కూర్చునే బెంచీలు, డస్ట్ బిన్లు, హోర్డింగులు తదితర అన్ని సదుపాయాలతో, ప్రజలు వాహనాల రాకపోకలకు వీలుగా అందమైన మొక్కలతో సుందరీ కరణతో రోడ్డు అభివృద్ధికి, నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీర్ కు చీఫ్ సిటీ ప్లానర్ కు, ఏపీ యు ఐ ఎం ఎల్ ప్రతినిధులకు అవసరమగు కార్యాచరణ వెంటనే చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈ రోడ్డు విస్తరణ అభివృద్ధి కార్యక్రమం లో అవసరమగు కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీరు శాంతిరాజ్, డిసిపి హరిదాస్, ఏసిపి శాస్త్రి, ఏపీ యుఐఎంఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## వసతిగృహ విద్యార్థినిలుకు కోతుల నుంచి రక్షణ కల్పించడంపై ప్రభుత్వం విఫలం

### : సర్పంచ్ వంజరి గంగరాజు

**రావికమతం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** రావికమతం ఎస్సీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలను కోతుల నుంచి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని చీమలపాడు సర్పంచ్ పంజరి గంగరాజు ఆరోపించారు. తమ పంచాయతీకి చెంది రావికమతం హాస్టల్లో చదువుతున్న ఇరువురు గిరిజన విద్యార్థినిలను ఆదివారం గాయపరిచిన విషయం తెలిసిందే అన్నారు. దీనికి భయపడి తమ పంచాయతీకి చెందిన 20 మంది విద్యార్థినిలు ఇళ్లకు వచ్చేసారని చెప్పారు. అదే వీరికి చదువుల పట్ల ఉన్న ఆసక్తితో 20 కిలోమీటర్లు దూరంలో ఉన్న రావికమతం హైస్కూల్ కు నడుచుకుని ఆటోల ద్వారా గడచిన మూడు రోజులుగా వెళ్తున్నారని తెలిపారు. దీనివలన ఆర్థికంగా విద్యార్థుల కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారని మరొకవైపు పాఠశాల ముగించిన తర్వాత ఇళ్లకు భయం భయంగా చేరుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్గమధ్యంలో ఈ విద్యార్థినులకు గిరిజన ప్రాంతాల్లో రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు స్పందించి వసతి గృహ విద్యార్థులకు కోతుల నుంచి రక్షణ కల్పించాలని, ఇళ్లకు వెళ్లిన విద్యార్థులను తిరిగి వసతి గృహంలో కి తీసుకొచ్చేందుకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



## నో బిల్ – నో వర్క్

### – పెండింగ్ లో 13 నెలల జీవీఎంసీ బిల్లులు

### – అత్యవసరంగా ఆరు నెలల బిల్లులు విడుదల చేయాలి

### : కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్




అనకాపల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్: జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలో గత 13 నెలలుగా సుమారుగా రూ.450కోట్లు పైచిలుకు బిల్లులు బకాయిలు వున్నాయని, అత్యవసరంగా ఆరు నెలల బిల్లులు మంజూరు చేయాలని లేనిపక్షంలో 'నో బిల్ నో వర్క్' నినాదంతో టూల్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తామని విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేసారు. స్థానిక జోనల్ కార్యాలయంలో కమీషనర్ చక్రవర్తికి గురువారం ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోషియేషన్ సభ్యులు మాట్లాడుతూ 13 నెలలుగా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, కానీ ఇప్పటి వరకు మాకు రావాల్సిన బకాయి బిల్లులు ఇప్పించుటకు జోన్ నుంచి మాకు ఎలాంటి.

## అనారోగ్యంలోనూ ఆ మోములు చిరునవ్వులు చిందిస్తోంది

### – కష్టంలోనూ వారి కుటుంబం ఆనందంగా ఉంటోంది

### – కారణం.. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** అవును. మీరు విన్నది నిజం. ఆ గ్రామాల్లోని ప్రజలు తీవ్ర అనారోగ్యంలోనూ ఆ మోములు చిరునవ్వులు చిందిస్తున్నాయి. అంత కష్టంలోనూ వారి కుటుంబం ఆనందంగా ఉంటోంది. దీనికి కారణం.. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అని చెప్పక తప్పదు. ఎందుకంటే రూపాయి ఖర్చు లేకుండానే కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఇంటి వద్దకే మందులు అందిస్తున్నారు మన అనకాపల్లి శాసన సభ్యులు. వివరాల్లోకి వెళ్తే... మొదట క్వారీ ప్రభావిత గ్రామాల్లో ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వారిలో క్రియాటిన్ స్థాయిలు అధికంగా ఉన్నవారిని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడ మళ్లీ క్రియాటిన్ స్థాయిలు, వివిధ రకాల రక్త పరీక్షలు, అబ్డామిన్ స్కాన్ చేసి..పరీక్షించి కిడ్నీ వ్యాధి నిర్ధారించుకున్న తర్వాత మొదటి




నెల తన సొంత నిధులతో మందులు ప్రతి కిడ్నీ వ్యాధిగ్రస్తుడి ఇంటికి పంపించారు. తర్వాత నెల నుండి ప్రభుత్వం ద్వారా రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఇంటికి మందులు చేరే విధంగా చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా గురువారం సుందరయ్య పేట పంచాయతీలోని సుందరయ్య పేట, మొండిపాలెం గ్రామాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ చేశారు. మందులు అందుకున్నటువంటి వ్యాధిగ్రస్తులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు, తుమ్మపాల ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, ఎక్స్ జెడ్పిటిసి మెంబర్ భరత బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు చెందక నర్సింగరావు, జనసేన నాయకులు రొంగలి రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ప్లాన్లకు తూట్లు

### – ఎల్టీపీల మాయాజాలం రోడ్డు లేకుండానే ప్లాన్లు మంజూరు

### – కాలవలు కప్పి, ప్రజా రహదారులు ఆక్రమించి, సెట్ బ్యాక్స్ లేకుండా నిర్మాణాలు – నిద్రావస్థలో ప్రణాళిక విభాగం








అనకాపల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్: పట్టణంలోని జీవీఎంసీ ప్రణాళిక విభాగం నూతన భవన నిర్మాణ ఆక్రమణలపైన, ప్లాన్ల అతిక్రమణలపైన కనీసం చలనం లేకుండా నిద్రావస్థలో ఉందా? అంటే ప్రజల నుంచి ఔను అనే సమాధానం వస్తుంది. ఏ వీధి చూసినా, ఏ వార్డు చూసిన తీసుకున్న ప్లానును అతిక్రమించి నిర్మాణాలు చేపడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నా చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఇటీవల జీవీఎంసీ పరిధిలోని ఆర్టీసి కాంప్లెక్స్ రోడ్డులోని పాత ఇనుప సామాన్ల కొట్లు వీధిలో గల పల్లివారివీధిలో లేని 9 మీటర్ల రోడ్డు ఉందని అనుమతులు తీసుకోవడం విశేషం. ప్లాన్ అప్రూవల్ కోసం లేని వాటిని ఉన్నట్లు చూపినా, భవన వర్గీకరణలో వ్యత్యాసం ఉన్నా, అగ్నిమాపక భద్రతా నిబంధనలు లోపాలు ఉన్నా, సెట్ బ్యాక్ ఉల్లంఘనలు, ఆక్రమణలు ఉన్నప్పటికీ నిరభ్యంతరంగా కళ్లు మూసుకోని మరీ భవన నిర్మాణానికి ప్లానులు మంజూరు చేసేస్తున్నారు. అనకాపల్లిలో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అసమర్థత కారణం కాగా అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) అందుబాటులో లేకపోవడం మరో కారణంగా చెప్పవచ్చు. వీటికి తోడు ఎల్టీపీ, సచివాలయ సిబ్బందిల చేతివాటానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీనిపై జోనల్ కమిషనర్ చక్రవర్తి, చీఫ్ సిటీ ప్లానర్ విశాఖపట్నం, ప్రధాన కమిషనర్ దృష్టి సారించాలని స్థానిక ప్రజాసంఘాలు, విపక్ష నేతలు కోరుతున్నారు.

## మహిళల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం

### – ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**మునగపాక, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో నాగవరం గ్రామంలో గురువారం సాకురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనపనార సంచులు మరియు ఇతర ఉత్పత్తుల తయారీపై నైపుణ్య శిక్షణ పొందిన మహిళలకు పట్టభద్రుల వేడుక స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా వచ్చి నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కళామందిర్ వారు తమ సి ఎస్ ఆర్ నిధుల కింద మద్దతు ఇవ్వగా, బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అమలు చేశారు. ఈ కార్యక్రమానికి యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. నియోజకవర్గంలో మహిళా సాధికారత కోసం తమ దార్శనికతను వివరించారు మరియు మహిళల కోసం చేసిన మంచి పనికి అనితా సాకురు ని అభినందించారు. శ్రీదేవి తొట్టెంపూడి అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి అనితా సాకురు అధ్యక్షత వహించగా, బ్రెడ్స్ సీఈఓ రామకృష్ణ రాజు ,విజయ్ సాకురు స్థానిక ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి పాలపిని సత్యనారాయణ (సత్తిబాబు), పిఎసిఎస్ డైరెక్టర్ పాలిపిని రాము,చొప్ప శ్రీను, మెగా బ్రదర్స్ నూకరాజు,మహిళా బృందం సభ్యులు పాల్గొన్నారు.






## పంటల వ్యర్థాలు భూమికి సహజ పోషకాలు : మండల వ్యవసాయ శాఖ అధికారి తట్టికోట జ్యోత్స్న



**గరుగుబిల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** పంటల వ్యర్థాలు భూమికి సాహస పోషకాలని వీటిని కాల్చ కుండా కలియ దున్నడం వల్ల ఎన్నో లాభాలని మండల వ్యవసాయ శాఖ అధికారి తట్టికోట జ్యోత్స్న అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పంటల అవశేషాలు కాల్చడం వల్ల నేలలో కార్బన్ శాతం తగ్గిపోతుంద న్నారు.అదే విధంగా పంటల అవశే షాలను కాల్చడం ద్వారా వచ్చే ధూళి పొగ వల్ల శ్వాసకోశ సమస్యలు ఏర్ప డతాయన్నారు.నేల ఉపరితలం నుంచి ఒక సెంటీమీటర్ లోపలి వరకు ఉష్ణోగ్రత 8 డిగ్రీలు పెరిగి నేలలో పంటకు మేలు చేసే బ్యాక్టీ రియా,ఫంగస్ నాశనమవుతాయన్నారు.

## కోఆప్షన్ నెంబర్‌ను అభినందించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

**– ఎంపీపీ రామారావు,పురుషోత్తం నాయుడు,తవిటినాయుడు, రాంబాబు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ యాసిన్‌ను కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అభినందించారు. ఈమేరకు మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్‌గా కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి సూచనలు మరియు అభిప్రాయం మేరకు ఎంపీపీ ఉరిటి రామారావు,తెలుగు దేశం పార్టీ ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు),కోట భరత్ కుమార్, మరడాన సింహాచలంనాయుడు, పిల్లా భుజంగరావు,వేమల జయ మ్మ,గుంట్రెడ్డి అన్నపూర్ణమ్మ, తదిత రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోఆప్షన్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ యాసిన్ ను కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అభినందించారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు),బొంతాడ మహేశ్వర రావు(మహేష్), పొట్నూరు వెంకటనా యుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్, మూడడ్ల అప్పారావు, ముప్వల సింహాచలంనా యుడు, అక్కేన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం రాకపోకలు, చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలి

**– రైతులకు మద్దతు ధర కల్పించాలి – రైతులకు ఆర్.ఎస్.కెలు మరింత సులభతరం కావాలి**

**– పీపీసీలు, ఆర్.ఎస్.కెల ఆకస్మిక తనిఖీల్లో స్పష్టం చేసిన జేసీ – రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**





**సీతానగరం/గరుగుబిల్లి, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ధాన్యం రాకపోకలు, చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బంది, మిల్లర్లపై ఉందని, ధాన్యం నాణ్యత ఆధారంగా రైతులకు మద్దతు ధర కల్పించాలని తెలిపారు. వీరఘట్టం మండలం నడింకెళ్ళ, సీతానగరం మండలం సూరంపేట, గరుగుబిల్లి మండలం నాగూరు, పార్వతీపురం మండలం నర్సిపురం ప్రాంతాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలు(ఆర్.ఎస్.కె) మరియు ధాన్యం సేకరణ కేంద్రాలను (పీపీసీ) జాయింట్ కలెక్టర్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా ధాన్యం కొనుగోలు పరిస్థితులు, రైతులకు అందుతున్న సేవలు, తూనిక యంత్రాల పనితీరు, ధాన్యం నాణ్యతా పరీక్ష ప్రక్రియ, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు మరింత సులభతరం కావాల్సిన అవసరాన్ని జేసీ గారు స్పష్టం చేశారు. ధాన్యం రాకపోకలు, చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలని సంబంధిత విభాగ సిబ్బందికి సూచించారు. గరుగుబిల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది హాజరు, శుభ్రత, మందుల నిల్వలు, ప్రయోగశాల సేవలు, అవుట్‌పేషెంట్ విభాగం, ప్రసూతి సేవలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది క్రమశిక్షణగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అత్యవసర సేవలు, అంబులెన్స్ అందుబాటు, రికార్డుల నిర్వహణపై బాధ్యత వహించే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఆరోగ్య కేంద్రం 24 గంటలు అత్యవసర సేవలతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. లోపాలు గుర్తించిన చోట వెంటనే సరిచేసే చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సంబంధిత శాఖల అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో లబ్ధిదారులకు ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్స్

**– ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్**



**సీతంపేట డిసెంబర్ 11మేజర్ న్యూస్ :** ఫారెస్ట్ పరిధిలో మంజూరైన గృహాల నిర్మాణాలకు సంబంధించి ఎల్‌పిసి సర్టిఫికెట్లు జారీ చేయుటలో భాగంగా 58 ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎస్ఎల్‌డీసీ సమావేశాన్ని గురువారం ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీతంపేట, పాలకొండ భామిని, వీరఘట్టం మండలాలకు చెందిన 58 ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎస్ఎల్‌డిసి సమాశంలో ఆమోదించారు.

త్వరలోనే డిఎల్‌సి సమావేశం నిర్వహించి లబ్ధిదారులందరికీ ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయనున్నట్లు పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ శాఖ అధికారులు, అటవీశాఖ డీటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**– పిహెచ్‌సిని పరిశీలించిన జెసి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి – సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పార్వతీ పురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును గురువారం జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి పరిశీలించా రు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్య సహాయం నిమిత్తం వచ్చే వారికి,అదే విధంగా వార్డుల్లో అందుతున్న వైద్య సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మందులు నిల్వలు పూర్తి స్థాయిలో ఉండేలా తగు చర్యలు తీసుకోవాల్సి ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్య సిబ్బంది తగు చర్య లు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఈపరిశీలనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి,వైద్య సిబ్బంది ఎన్ జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి,బురిడి ఫకీరునా యుడు,పొన్నగంటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## కోఆప్షన్ మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం

**– కోఆప్షన్ మెంబర్‌కు ఎన్నికకు ఒకే ఒక నామినేషన్ – ఎన్నికల అధికారి పి రామచంద్రరావు వెల్లడి**







**గరుగుబిల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** మండల పరిషత్తు కోఆప్షన్ మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో గురువారం ఎన్నికల అధి కారి పి రామచంద్రరావు కోఆప్షన్ మెంబర్ ఎన్నికను నిర్వహించారు. ఈమేరకు మండల పరిషత్తు కో ఆప్షన్ మెంబర్ కు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మర్రాపు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు, అంబటి తవిటినాయుడు (రాంబాబు), ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తి బాబు), ముదిలిబాబు విజయవాంకుసం, పొట్నూరు వెంకటనాయుడు, మరడాన సింహాచలము నాయుడు, బొంతాడ మహేశ్వరరావు(మహేష్), తదితరులతో కలిసి షేక్ యాసిన్ నామినేషన్ దాఖలు చేశారు.కోఆప్ష న్ నెంబరు ఎన్నికకు ఒక నామినేషన్ దాఖలయ్యింది.ఒకే నామినేషన్ దాఖలు కావడంతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ ఉరిటి రామారావుతో పాటు ఎంపీ టీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు), కోట భరత్ కుమార్, మరడాన సింహా చలంనా యుడు, పిల్లా భుజంగరావు,వేమల జయలక్ష్మీ, యందవ సదానందం, గుంట్రెడ్డి అన్నపూర్ణమ్మ,దేవాతీ నారాయణమ్మ తదితర ఎంపీటీసీల సమక్షంలో మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ గా షేక్ యాసిన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పి రామచంద్రరావు ప్రకటిం చారు. కో ఆప్షన్ మెంబెర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ యాసిన్ కు ధృవీకరణ పత్రమును ఎన్నికల అధి కారి రామచంద్రరావు అందజేశారు. కోఆప్షన్ మెంబర్ ఎన్నికను పార్వతీ పురం జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి పరిశీలించారు.అదే విధముగా మండల పరిషత్తు కోఆప్షన్ నెంబర్ ఎన్నికకు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి హాజరయ్యారు.ఈ ఎన్ని కలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బొబ్బిలి ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో ఉచిత లివర్ ఫైబ్రో స్కాన్ పరీక్షలు



**బొబ్బిలి, డిసెంబర్ 11: మేజర్ న్యూస్ :** బొబ్బిలి రోటరీ క్లబ్ మరియు ఎన్ అర్ ఐ హాస్పిటల్ యాజన్యం సంయుక్త నిర్వహణలో నేడు (శుక్రవారం) ఉచిత లివర్ ఫేబ్రో స్కాన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రోటరీ జిల్లా అధ్యక్షులు జెసి రాజు, బొబ్బిలి క్లబ్ అధ్యక్షులు శ్రీహరి, ఎన్అర్ఐ హాస్పిటల్ సిఇఓ సింద్రీ శ్రీనివాసన్ గురువారం తెలియచేసారు. ఖరీదుతో కూడిన ఈ పరీక్ష ను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. మధుమేహం, ఊబకాయం, ఫ్యాటీ లివర్, మద్యపానం అలవాటు ఉన్నవారు ఈ పరీక్ష చేయించుకోవాలన్నారు. లివర్ పని తీరు, ఫ్యాటీ లివర్, లివర్పై మచ్చలు తదితర పరీక్షలు నిర్వహిస్తారని, ఉదయం 10 గంటలకు బొబ్బిలి ఎన్అర్ఐ హాస్పిటల్లో ప్రముఖ జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ అభినయ్ నాయుడు పర్యవేక్షణలో నిర్వహిస్తామన్నారు. పరీక్షకు వచ్చేవారు పరీక్ష చేయించుకోవటానికి మూడు గంటల ముందు ఏమి తినకుండా రావాలన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు 08944-255422, 77999 75505 సంప్రదించాలని వారు కోరారు.

# యువత కొబ్బరి ఆధారిత పరిశ్రమలపై దృష్టి సారించాలి

**– కొబ్బరి ఉత్పత్తుల ఫెడరేషన్ సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు వెల్లడి**





**పూసపాటిరేగ, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** కొబ్బరి ఉత్పత్తుల పీచులు ద్వారా అనేక పరిశ్రమలను స్థాపించుకోవచ్చునని కొబ్బరి ఉత్పత్తుల జిల్లా అధ్యక్షుడు మంగం శ్రీనివాసరావు అన్నారు. కొబ్బరి ఉత్పత్తుల బోర్డు శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన గురువారం శిక్షణకు విచ్చేసిన యువతను ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడారు. జిల్లాలో కొబ్బరి సాగు అధికంగా అయ్యేది తీర ప్రాంత మండలాలైనా పూసపాటిరేగ, బోగాపురం తీరప్రాంత మండలాల్లోనే 25 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంత సాగు అవుతున్న కొబ్బరి ఉత్పత్తుల ద్వారా ఎన్నో రకాల పరిశ్రమలను స్థాపించుకోవచ్చునని, ఇందుకుగాను బ్యాంకుల ద్వారా రుణాలు పొందడంతో పాటు క్వాయర్ బోర్డ్ అనేక రాయితీలను కల్పించనున్న విషయాన్ని వివరించారు. మారుమూల ప్రాంతాలైన చింతపల్లి, తమ్మయ్యపాలెం, గుంపాం అంటే గ్రామాలలో 30 ఏళ్ల కిందటే కొబ్బరి పీచు ఆధారితపరిశ్రమలను స్థాపించి ఉపాధి పొందుతున్న విషయాన్ని శిక్షణా కార్యక్రమంలో ఔత్సాహికులకు వివరించారు. కొబ్బరి పీచు ద్వారా తాళ్లనే కాకుండా డోర్ మ్యాట్లు, అలంకార వస్తువులు, చివరికి కొబ్బరి రేకుల ద్వారా కూడా స్ట్రాలను తయారు చేసుకోవచ్చు అన్న విషయాన్ని శిక్షకులకు అవగాహన కల్పించారు. ఇన్ని అవకాశాలు ఉన్నా కొంతమంది ఉద్యోగాల కోసం సమయాన్ని వృధా చేయడం కంటే స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తే ఔత్సాహిక పరిశ్రమల ద్వారా ఎంతో మందికి మార్గదర్శకంగా నిలుస్తారన్న ఆశాభావాన్ని శ్రీనివాసరావు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి కొబ్బరిబోర్డు ప్రాంతీయ అధికారి శిబులాల్, వినోద్ కుమార్, రమేష్, పి4 కమిటీ సభ్యులు ఆళ్ళ వెంకటేశ్వరరావు, ఏఎంసి ఉపాధ్యక్షురాలు దుర్గా పాల్గొన్నారు.

# రావివలసలో ఉచిత కంటి వైద్య పరీక్షలు



**చీపురుపల్లి డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** మండలంలోని రావివలస గ్రామంలో సత్యరామ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ ఎస్ ఎస్ శిబిరంలో నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో విజయనగరం పుష్పగిరి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు కంటికి సంబంధించిన పరీక్షలు గురువారం జరిపారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ తిరిగి కంటి సంబంధిత సమస్యలు వున్నవారిని తీసుకువచ్చి నిపుణులతో పరీక్షలు జరిపించి, ఆపరేషన్ కు అవసరం అనుకున్నవారికి విజయనగరం వెళ్ళుటకు ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేసారు. 60 మందికి వైద్య పరీక్షలు జరపగా, 25 మందికి ఆపరేషన్ చేసుకోవలసిన అవసరం ఉందని గుర్తించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ టి.ముకుందరావు, వైద్య సిబ్బంది పూజిత, లెనిన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్కు వినతి



**బొబ్బిలి, డిసెంబర్ 11: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బొబ్బిలి తాసిల్దార్ ఎం శ్రీనుకు డీలర్లు అందరూ కలిసి గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బిలి మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గేదెల సత్యనారాయణ మాట్లాడుతూ డీలర్లు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వాటన్నింటినీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. డీలర్ల సమస్యను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకువెళ్తామని తాసిల్దార్ ఎం శ్రీను వారికి హామీ ఇచ్చారు. ముఖ్యంగా రేషన్ బియ్యం బస్తాలు లో తరుగుదల అధికంగా ఉంటుందని చెప్పారు. అలాంటి మూడు నెలల గా ప్రభుత్వం నుంచి రావాల్సిన కమిషన్ అందడం లేదని తక్షణమే విడుదల చేయాలని వినతి పత్రం లో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు సంఘ నాయకులు, డీలర్లు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**చీపురుపల్లి డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా గురువారం ఎన్నిక అయ్యింది. కమిటీ గౌరవ సలహాదారులుగా లెంక తిరుపతిరావు, మీసాల శ్రీనివాసరావు, అధ్యక్షులుగా చింత రామకృష్ణ, గౌరవాధ్యక్షులుగా మామిడి శ్రీనివాసరావు, సహాధ్యక్షులుగా మన్నెపురి అప్పలనాయుడు, సహాధ్యక్షురాలుగా జీపీఎస్ లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా డి.కృష్ణమూర్తి, సహ కార్యదర్శులుగా బోగి జయరాం, అంబళ్ళ వెంకటరమణ, కోశాధికారి బొర్రా తవిటిరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వైవి రమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు యు వినోద్, నాగిరెడ్డి సురేష్ కుమార్, బెవర రాజశేఖర్ నాయుడు, జిల్లా కౌన్సిలర్స్ నడిపేన బలరాం, ముంతా బోడయ్య, మిరియాల కృష్ణారావు, గొర్లె పద్మావతి, కల్లూరి పద్మావతి, జివి రామ్మోహనరావు, ఏవీ ఆర్డీ ప్రసాద్, సీహెచ్ ఈశ్వరరావు, ముంగంటి నాగేశ్వరరావు, ముల్లు రామకృష్ణ, మాతా కిషోర్ కుమార్, యెండ లక్ష్మణరావులను ఎన్నుకున్నారు.

# నొడగల ఔదార్యం.. క్రీడాకారుల సంబరం

**క్రీడాకారులకు క్రీడా పరికరాలను అందజేసిన నొడగల రాము**



**భోగాపురం, డిసెంబర్ 12: మేజర్ న్యూస్ :** యువోత్సాహానికి నిదర్శనం నొడగల.. యువత చేసే ప్రతి పనిలో నేనున్నానంటూ వారికి ప్రోత్సాహం ఇస్తూ అంది వేసిన చేయిగా సేవా భావం కలిగిన నొడగల రాముని ప్రశంసించక తప్పదు. భోగాపురం మండలం రామచంద్ర పేట జనసేనపార్టీ యువనేత నొడగల.రాము గురువారం గ్రామ యువతకు క్రీడా పరికరాలను అందజేశారు. గ్రామస్థాయిలో ఉండే క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నదే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ క్రీడకు సంబంధించి పరికరాలను గ్రామ యువతకు అందజేశారు.

# ఘనంగా మున్సిపల్ చైర్మన్ శరత్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు



**బొబ్బిలి, డిసెంబర్ 11: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు జన్మదిన వేడుకలు గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది అందరూ చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..అదేవిధంగా పేదలకు వస్త్రదాన కార్యక్రమం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది.తర్వాత బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.శశిభూషణరావు పాల్గొన్నారు.పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, శరత్ బాబు అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సాయంత్రం మరన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# ఉద్యాన పంటల సాగుపై రైతులకు శిక్షణ




**కొత్తవలస, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** మండలంలోని, రెల్లి గ్రామంలో జీడిమామిడి పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఉద్యాన శాఖ అధికారిని పి.పద్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాస్తకుంటబాయి ,కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త ఎస్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడి మామిడి తోటలలో కొమ్మ కత్తిరింపులు విధానం ను, ఎరువుల యాజమాన్యాన్ని, చీడ పీడల నివారణ గురించి రైతులకు తెలియజేశారు. ముదురు జీడి తోటలలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువుగా ఉంటుంది కావున దీనినీ ప్రారంభ దశలో గుర్తించినట్లయితే బెరడును తొలిచి కాండం లోపల వున్న పురుగును ఇనుప చువ్వతో తీసి వేప నూనె ద్రావణాన్ని లీటర్ నీటికి 5ఎంఎల్ చొప్పున పిచికారీ చేయాలి, అదేవిధంగా టీ దోమ నివారణకు క్లోరోపిరిఫాస్ ఏ 2.5ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని వివరించారు. అదేవిధంగా అనాస పంటను అంతర పంట గా వేసుకున్నట్లయితే అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా జీడి మామిడి లో కొత్త రకాలను వాటి దిగుబడి ను తెలియజేశారు, వీటితో పాటు బొప్పాయి, కూరగాయల సాగులో మెలకువలు తెలియజేశారు.అదే కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి పి.పద్మ ఉద్యాన శాఖ లో అమలు అవుతున్న పథకాలను మరియు వాటి రాయితీ లను గూర్చి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమలో గ్రామ సర్పంచ్, హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్ మాడ్యూల్ శిక్షణలో

## గ్రామాభివృద్ధి లక్ష్యాల రూపకల్పన



**బాడంగి, డిసెంబర్11,మేజర్ న్యూస్ :** వెలుగు కార్యాలయంలో జరుగుతున్న విజన్ బిల్డింగ్ మాడ్యూల్ శిక్షణ కార్యక్రమం మూడవ రోజు గురువారం ఏపిఎం ఎ.రత్న కుమార్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు. రాబోయే ఐదు సంవత్సరాలకు సంబంధించిన పొదుపు సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్య అభివృద్ధి లక్ష్యాలను సమగ్రంగా సిద్ధం చేసే దిశగా శిక్షణార్థులకు ఆయన మార్గదర్శనం అందించారు.సభ్యుల వ్యక్తిగత కలలు, కుటుంబ లక్ష్యాలు, గ్రామాభివృద్ధి దిశాచిత్రం ఏలా ఉండాలి? వాటిని సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు, చర్యలపై గ్రూపు చర్చల ద్వారా సమగ్ర ప్రజెంటేషన్లు చేశారు. లక్ష్యాలను అమలు చేసే విధానం, పురోగతి సాధించే వ్యూహాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, విఓఏలు, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

పీపీపీ విధానంపై వైసిపి నేతలు

## అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదు



**నెల్లిమర్ల, డిసెంబరు 11, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలు పీపీపీ విధానంపై వైసిపి నేతలు అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని డెంకాడ మండల మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు అన్నారు. గురువారం ఆయన డెంకాడలో విలేకరులతో మాట్లాడారు. రామ తీర్థంలో బుధవారం నిర్వహించిన కోటిసంతకాల ర్యాలీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ పీపీపీ విధానానికి అప్పజెప్పడం అంటే కూటమి ప్రభుత్వం వైద్యకళాశాలలు పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తున్నట్లు పదేపదే అబద్ధాలు చెప్పి నిజమని ఒప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. బుధవారం వైసిపి పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కి వినతిపత్రం ఇచ్చిన సందర్భంలో హెచ్చరించారని గుర్తు చేశారు. ఒక వేళ పీపీపీ విధానం అంటే ప్రైవేటుపరం అని అనుకుంటే వారికి ప్రభుత్వపరంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్ర మంత్రి వైసిపి ఎంపీలకు చెప్పినట్లు వెల్లడించారు. పదేపదే అబద్దాన్ని నిజం చేయడం కోసం రామతీర్థం లాంటి పుణ్యక్షేత్రాన్ని ఎంచుకోవడం సరికాదని చెప్పారు. 152 సీట్లు నుంచి 11 సీట్లకురావడంతో పాటు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఇటువంటి కార్యక్రమాలు మీతో చేయించినందుకు మీ అధినేత జగన్మోహన్ రెడ్డి బుద్ధి మారాలని అదే శ్రీరాముడుని వేడుకోవాలని హితవు పలికారు. పీపీపీ విధానానికి అప్పజెప్పడం వల్ల ప్రాజెక్టు వేగవంతమై వైద్య కళాశాలలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

# ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు మానుకోవాలి

**– లే అవుట్ కోసం రోడ్డు ఎంత మాత్రం వేయలేదు – రూ.20 లక్షలతో ఆ రోడ్డు వేశామన్నది కూడా వాస్తవం కాదు**

**– విలేకరుల సమావేశంలో వైకాపా మండల అధ్యక్షుడు పతివాడ వెల్లడి**



**పూసపాటిరేగ, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే తన సొంత ఎజెండాతో ప్రత్యార్థుల పై బురద జల్లడం తగదని వాస్తవాలు తెలుసుకొని క్షేత్ర స్థాయి సమావేశాల్లో మాట్లాడాలని వైకాపా మండల అధ్యక్షుడు, పతివాడ ఎంపీటీసీ సభ్యుడైన పతివాడ అప్పలనాయుడు ఎమ్మెల్యే లోకో నాగమధుడు తీరుపై తీవ్రంగా ఆక్షేపణ వ్యక్తం చేశారు. మన ప్రజలతో మన మిల్యే కార్యక్రమంలో భాగంగా చిన్నపటివాడ, రాయుడుపేట గ్రామాల్లో సందర్శించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పతివాడ ఎంపీటీసీ సెగ్మెంట్లో తాను ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా రూ. 20 లక్షల వ్యయంతో లేఅవుట్కు రహదారిని నిర్మించానంటూ ఎమ్మెల్యే మాధవి చేసినారూపంలో వాస్తవం లేదన్నారు. చిన్న పతివాడ రహదారి నుంచి చింతపల్లి వెళ్లే మార్గంలో రహదారికి మాత్రమే తన కుమార్తె కళ్యాణి ఎంపీపీ నిధుల నుంచి రహదారిని నిర్మించిన విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. తన ఎంపీటీసీ సిగ్మెంట్ పరిధిలో రూ. మూడు కోట్ల విలువైన అభివృద్ధి పనులు ఐదేళ్ల కాల వ్యవధి అభివృద్ధి పనులు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే తెలుసుకోవాలన్నారు. ఇన్ని అభివృద్ధి పనులు చేసిన తనపై అభాస్తవాలు మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి 18 నెలల కాల వ్యవధిలో ఎమ్మెల్యేగా ఉండి ఏమి అభివృద్ధి చేసారోనని బహిరంగ చర్చకి రావాలని ఎమ్మెల్యేకు పతివాడ సవాల్ విసిరారు. తెదేపా అండదండలతో గెలిచిన ఎమ్మెల్యే మాధవి తమను విమర్శించడం మానుకొని 100 పరిశ్రమలు తెస్తానని ప్రచారం చేసుకుంటున్న ఎమ్మెల్యే ఇప్పటికే ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలని పతివాడ ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నారాయణరావు, సూరిబాబు, అప్పలస్వామి, భాస్కర రావు, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన డిడి అన్నపూర్ణ



**లక్క వరపు కోట, డిసెంబర్ 11 (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని విజయనగరం జిల్లా ఎస్ సి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ గురువారం సాయంత్రం ఆకస్మిక విజిట్ చేసి విద్యార్థులతో సమావేశం నిర్వహించి వస్తు గృహంలో అందుతున్న సదుపాయాలపై ఆరా తీయడంతో పాటు విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో పాటు కూర్చొని భోజనానికి చూశారు మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందుతున్నది లేనిది విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్టడీ మెటీరియల్ ఇతర సామాగ్రి సక్రమంగా అందింది లేనిది కూడా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు ప్రభుత్వం ఇస్తున్న ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకుని బాగా చదివి పదవ తరగతి లో ఉత్తమ మార్కులు సాదించాలి అని సూచనలు చేశారు అంతా సక్రమంగా ఉండడం తో హాస్టల్ సంక్షేమ అధికారి ఎస్ ఆర్ కె నాయుడు పనితీరును అభినందించారు జిల్లాల ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులందరికీ ఆహారము ఇతర సదుపాయాల సక్రమంగా అందించాలని ఎవరైనా విద్యార్థులకు లోటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె సంక్షేమ హాస్టల్ అధికారులను హెచ్చరించారు 10వ తరగతి విద్యార్థులు రిజల్ట్స్ సాధించాలని దానికి తగ్గట్టుగా స్టడీ అవర్స్ నిర్వహించాలని సంక్షేమ హాస్టల్ అధికారులు దగ్గర ఉండి విద్యార్థుల ను సక్రమంగా చదివేలా ప్రోత్సహించి మంచి రిజల్ట్స్ తేవాలి అని సూచించారు ప్రతి ఆస్తులను ఆకర్షణకంగా తనిఖీ చేస్తానని ఎవరు బాధ్యతారహితంగా ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిడి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ కోట హాస్టల్ అధికారి ఎస్ ఆర్ కె నాయుడు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## జరజాపుపేట గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



**నెల్లిమర్ల, డిసెంబరు 11, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట గ్రామీణ గ్రంథాలయానికి శాశ్వత భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. గ్రామ నాయకులు ఇటీవల గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని తహశీల్దార్ కి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆదేశాల మేరకు గ్రామంలోని కల్యాణ మండపం సమీపంలో 105/48లో సర్వే నెంబరులో స్థలాన్ని మండల సర్వేయర్ గురువారం సర్వే చేపట్టారు. గ్రామంలో యువత, ఉద్యోగులు అభ్యర్థన మేరకు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గ్రంథాలయ భవనం నిర్మాణం కోసం రూ.10 లక్షలు నిధులు మంజూరు చేశారు. స్థల పరిశీలనలో ఎఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు, టిడిపి ప్రొఫెషనల్ వింగ్ జిల్లా అధ్యక్షులు కాళ్ల రాజశేఖర్, నాయకులు తుమ్ము వెంకట రమణ, మద్దిల సూరిబాబు, సచివాలయ సర్వేయర్ తుమ్ము అశోక్ పాల్గొన్నారు.

చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడుగా..

# డాక్టర్ పీవీవీ గోపాల్ రాజు



**విజయనగరం టౌన్, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా క్రీస్తు సంఘ బోధకుల ఫెలోషిప్ అధ్యక్షుడుగా రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ పీవీవీ గోపాల్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గరివిడిలో ఒక సంఘంలో జరిగిన ఎన్నికల్లో ఆయా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ బోధకులంతా ఆయన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కాగా డాక్టర్ గోపాల్ రాజు ఆల్ ఇండియా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రీచర్స్ ఫెలోషిప్ లో కీలకమైన ఫైనాన్స్ బోర్డు సభ్యునిగా, ఉత్తరాంధ్ర క్రీస్తు సంఘ బోధకుల ఫెలోషిప్‌కు జనరల్ సెక్రటరీ ఎన్నుకోబడి సేవలు అందిస్తున్నారు. తాజాగా ఆయన్నే జిల్లా క్రీస్తు బోధకుల ఫెలోషిప్ అధ్యక్షుడుగా అంతా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తన ఎన్నిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తన సహచర బోధకులు అందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. చర్చ్ ఆఫ్ క్రైస్ట్ బోధకుల ఐక్యతకు, సంఘాల క్షేమాభివృద్ధికి తన సేవలను అందిస్తానని తెలిపారు.

# సూరంపేటలో బియ్యం సేకరణ గోదాం ప్రారంభం

- సీఎంఆర్ నిబంధనల మేరకు ధాన్యం ఉండాలని పిలుపు - ధాన్యం నాణ్యతకు తగ్గట్టుగా రైతులకు మద్దతు ధర అందించాలి

- గోనె సంచులు, రవాణాలో లోటుపాట్లు ఉండరాదని మిల్లర్లకు ఆదేశాలు - జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**సీతానగరం, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** మండలం సూరంపేటలో ఏర్పాటుచేసిన ఎఫ్సీఐ బియ్యం సేకరణ గొడామును జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు ధాన్యం ఆడించాక ఈ రోజు నుంచి బియ్యాన్ని గొడాములో నిల్వ ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ గొడాముకు 66,643 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా మిల్లర్లు సీఎంఆర్ బియ్యాన్ని త్వరగా గొడాముకు అందించాలని పేర్కొన్నారు.

ఎప్పటికప్పుడు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులను సమన్వయం చేసుకోవాలని జేసీ మిల్లర్లకు సూచించారు. అనంతరం సీఎంఆర్ బియ్యాన్ని గొడాములోకి పంపారు. అంతకుముందు సూరంపేట రైతు సేవా కేంద్రం, చినరాయుడుపేటలోని రైస్ మిల్లులను జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో ఆడిస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. నాణ్యతకు తగ్గట్టుగా రైతులకు మద్దతు ధరను ఇవ్వాలని, వారికి అవసరమైన గోనె సంచులు, రవాణా సదుపాయాలు కల్పించడంలో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని అన్నారు. ఆర్ఎస్కె వద్ద ఉన్న రైతులతో ముచ్చటించిన జేసీ ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించు కుంటున్న సంగతిని అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సహకరిస్తుందని, ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించే సమాచారంలో అవగాహన లేమితో తప్పుగా బటన్లు నొక్క వద్దని, వాస్తవ సమాచారాన్ని మాత్రమే అందించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ డీఎంసీఎస్ శ్రీనివాస్, డిఎస్ఓ, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు రవి, ఎంఏఓ ఎస్.అవినాష్, మిల్లర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక




**సీతానగరం డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సీతానగరం మండల శాఖ కౌన్సిల్ సమావేశం స్థానిక సీతానగరం ప్రాథమిక పాఠశాలలో జరిగినది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి మరియు ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి నీరస శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన శ్రీమతి కె.విజయగౌరి ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వ నిర్లిప్తత ధోరణిని దుయ్యబట్టారు. పరిశీలకులుగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని అన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల ప్రక్రియలో మండల నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ గౌరవాధ్యక్షులుగా తీల మధు సూదన రావు అధ్యక్షులుగా మడ్రాపు గోవింద రావు సహాధ్య క్షులుగా బూరాడ ఆది నారాయణ మహిళా సహాధ్యక్షురాలిగా కూనలక్ష్మి ప్రధాన కార్యదర్శిగా బొత్స ప్రసాదరావు కోశాధి కారిగా డోకల వెంకటరమణ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పల్లె శ్రీనివాసరావు, కింతలి ఉమామహేశ్వరరావు, తెర్లి అప్పలనాయుడు, మండల కౌన్సిల్ సభ్యులుగా గొర్లి పోలినాయుడు, కునుకు మురళి, ఆది వెన్నెల శంకరరావు, వెన్నెల తవిటి నాయుడు, జాగాన సింహాచలం, నాగులకొండ త్రినాథ్, బలగ ప్రసాద్, కె.కృష్ణదాస్, రాయల శంకరరావు, కర్రి వెంకట రమణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గంచే పరిశీలకులు ప్రమాణ స్వీకార ప్రతిజ్ఞ చేయించారు.

# రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి

- ఎస్‌టి కాలనీకి చంద్రశేఖర్ రావుగా (ఉరఫ్ చిన్న) గుర్తింపు - అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జయకృష్ణ





**సీతంపేట డిసెంబర్ 11మేజర్ న్యూస్ :** సీతంపేట ఎస్‌టి కాలనీకి చెందిన శాసపు చంద్ర శేఖర్ రావు (ఉరఫ్ చిన్నా) బుధవారం రాత్రి సుమారు 10.40 నిమిషాలు కు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. స్థానిక ఎస్ఐ అమ్మన్న రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఐటీడీఏ నుండి ఎస్ టి కాలనీలో ఉన్న ఇంటికి వస్తుండగా గడి గుడ్డి జంక్షన్ దాటాక రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. స్కూటీ స్లిప్ అవ్వడంతో ప్రమాదానికి గురయ్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సీతంపేట ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున ప్రాణాలు విడిచాడని ఎస్ ఐ అమ్మన్న రావు తెలిపారు. చిన్నా మరి లేడన్న వార్త సీతంపేట వాసులు దిగ్భ్రాంతి కి గురయ్యారు. ఎస్టీ కాలనీ శోకసంద్రంలో మునిగి పోయింది. స్నేహితులు, బంధువులు రోదన మిన్నంటాయి. ఈ సమాచారాన్ని ఐటీడీఏ టీడీపి కోఆర్డినేటర్ ఇమరిక పవన్ కు బంధువు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే జయకృష్ణ దిగ్భ్రాంతి చెందారు. సీతంపేట చేరుకొని చిన్నా మృతదేహానికి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని స్మశానం వరకూ వెళ్లారు. తండ్రి గోవిందరావు,సోదరుడు వంశీని ఓదార్చి ధైర్యం చెప్పారు ఎమ్మెల్యే వెంట పలువురు జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఇరువురు అన్నదమ్ములు వివాస్పదాలుకు దూరంగా ఉంటారని, అందరితో స్నేహ బావం తో మెలిగి ఉంటారని గ్రామస్థులు చెపుతున్నారు. తల్లి నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. భార్య, అందొచ్చే కొడుకు చనిపోవడంతో తండ్రి గోవిందరావు జీర్ణించుకోలేక పోతున్నారు.

# చలికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్
- చలికాలంలో పలు రకాల వ్యాధులు సోకే అవకాశం
- తగు జాగ్రత్తలు పాటించాలి.. డాక్టర్ తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** శీతాకాలం...వేసవి, వర్షా కాలాల కంటే బిన్నం.... ఈకాలంలో ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయి వాతా వరణం చల్లబడుతుంది.దీంతో ప్రస్తు త చలి కాలంలో జలుబు, చర్మం పొడి బారడం, కీళ్ల నొప్పులు, గొంతు, సంబంధిత వ్యాధులు సోకే అవకాశం ఉంది. ఈమేరకు ప్రజలు తగు జాగ్రత్త లు పాటించాల్సి ఉందని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరు మలప్రసాద్ తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువ అయిన నేపథ్యం లో బయట తిరగడం తగ్గించాలని పేర్కొన్నారు. చలిలో ఎక్కువగా తిర గడం, రక్షణ దుస్తులు ధరించకుండా ప్రయాణం చేసినా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు.శీతా కాలంలో శరీరం వెచ్చగా ఉండాలంటే మందమైన దుస్తులు ధరించాలని డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు.బయటకు వెళ్లినప్పు డు టోపీ, కాళ్లకు సాక్స్ లు, చేతు లకు గ్లౌజులు వేసుకోవాలని తెలిపారు.శీతాకాలంలో శరీర ఉష్ణోగ్రత బాగా తగ్గిపోతుందని ఈమేరకు ఆహారమును అప్పటికప్పుడు వండుకొని వేడి వేడిగా తినాలని పేర్కొన్నారు.ఈకాలంలో రోగనిరోధక శక్తి చాలా తగ్గుతుందన్నారు.దీంతో అనారోగ్య సమస్యలు వస్తాయనా రు.ఈనేపథ్యంలో రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం కోసం విటమిన్ సి లభించే ఆరంజ్, దానిమ్మ, జామ వంటి సీజనల్ పళ్ళును కచ్చితంగా తినాలన్నారు.శారీరక శక్తి కోసం గోధుమలు, మిల్లెట్లతో చేసిన ఆహా రం తినడం వల్ల ఎంతో ఉపయోగ మని చెప్పారు.శీతాకాలంలో చిన్న పాటి ఆరోగ్య సమస్యలు వస్తాయని అందుకే బయటకు వెళ్ళినప్పుడు విధిగా మాస్కులు ధరించాలన్నారు. సూర్యరశ్మిలో వాకింగ్ చేయడం వల్ల వ్యాయామంతో పాటు విటమిన్ డి లభిస్తుందన్నారు.అదే విధంగా ఇంట్లో యోగా, ప్రాణాయామం, తేలిక పాటి వ్యాయామాలు చేసి శరీరాన్ని చురుకుగా ఉంచుకోవాల న్నారు.ముఖ్యంగా పిల్లలు పెద్దలు వీలైనంతవరకు బయటకు వెళ్ల కుండా చూసుకోవాలని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.

## మైనర్లుకు వాహానాలు ఇస్తే.. తల్లిదండ్రులపై కేసులు నమోదు

- ఎస్సై వెలమల ప్రసాదరావు





**రామభద్రపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 11 :** మైనర్లకు వాహనాలు ఇస్తే వారి యొక్క తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై వెలమల ప్రసాదరావు హెచ్చరించారు మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు గురువారం రామభద్రపురం వాహనాలు తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా వాహన సోదకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని వాహనానికి సంబంధించి లైసెన్స్ బీమా సి బుక్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు లేనియెడల వారిపై 500 ఫైన్ వేస్తామని అన్నారు ఆయనతో పాటు ఏఎస్ఐ ఆర్.అప్పారావు పోలీసులు విష్ణు గోపి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహనకు "అభ్యుదయం సైకిలు యాత్ర"



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేంజ్ పరిధిలో "అభ్యుదయం సైకిలు యాత్ర" పేరుతో పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు నిర్వహించేందుకు ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాధ్ జట్టీ మార్గదర్శకత్వంలో, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పర్యవేక్షణలో 'అభ్యుదయం సైకిల్ యాత్ర' పాలకొండ నుండి విశేష స్పందనతో చివరిరోజు "అభ్యుదయ సైకిల్ యాత్ర" ప్రారంభమై ముందుకు సాగుతూ పాలకొండ పట్టణంలో పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ , జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాధ్, పోలీస్ అధికారులు, సిబ్బంది "అభ్యుదయ సైకిల్ యాత్ర" బృందంతో పాటుగా సైకిల్ తొక్కుతూ ర్యాలీగా వాయిద్యాలు, డిజెతో విశేష జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిగించారు. సుమారు 1000 మంది పైగా విద్యార్ధులు,ప్రజలు, యువతతో ముందుకు సాగుతూ, మాదకద్రవ్యాలకు వ్యతిరకంగా ప్లకార్డ్స్ పట్టుకొని "డ్రగ్స్ వద్దు బ్రో" మత్తుపదార్ధాల మత్తు, జీవితం చిత్తు అనే నినాదాలు చేసుకుంటూ అసేస జన సమూహం మధ్య నడుచుకుంటూ అవగాహనా సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ.... ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను సమాజంలో మార్పు కోసం ఒక దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ప్రారంభించారని ఈ యాత్ర పాయకరావుపేట నుండి బయలుదేరి, ఇచ్ఛాపురం వరకు సాగుతుందని, దీనికి శ్రీకారం చుట్టిన డిఐజికి, పాల్గొన్న సైకిల్ యాత్ర బృందానికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మత్తుపదార్ధాల వల్ల కలిగే దుష్ప్రభావాలు,వాటి వలన భవిష్యత్తులో మనం ఏమికోల్పోతం అనే అంశాలు విద్యార్ధులు తప్పక తెలుసుకోవాలన్నారు. విద్యార్ధులు దిక్సూచి లాంటివారని,భవిష్యత్తులో ఉన్నత స్థానాలు చేరుకోవాలని,కౌమార దశలో జాగ్రత్తగా ఉండాలని,వ్యసనాలకి దూరంగా వుంటే మీరు అనుకున్న లక్ష్యాలను సాధించగలరు అని తెలియజేసారు. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి సమాజంలో మార్పు కోసం ఒక దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే ప్రక్రియలో అనేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, యువతను ఉద్దేశిస్తూ ప్రస్తుత సమాజంలో మీ చుట్టుపక్కల మిమ్మల్ని ప్రలోభ పెట్టి మిమ్మల్ని నాశనం చేయుట కొరకు మీ చుట్టుపక్కలే కొన్ని దుష్టశక్తులు ఉన్నాయని వారు మిమ్మల్ని మభ్యపెట్టి ఉద్రేక పరచి మిమ్మల్ని గంజాయి మత్తులో దించడానికి చాలామంది ఎదురు చూస్తున్నారని సరదాగా చేసే పని జీవితాన్ని నాశనం చేస్తుందని గంజాయి సేవించడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుందని తెలియని శక్తి లభిస్తుందని చెప్పి మిమ్మల్ని వాటికి దగ్గర చేస్తుంటారని తెలియజేశారు.

ఈ మధ్య కాలంలో గంజాయి చాకొలేట్ రూపంలో లభ్యమవుతున్నా యని తెలియని వారి నుండి ఏవి స్వీకరించవద్దన్నారు. యువత దేశ భవిష్యత్తుకు పునాదిలాంటి వారని, కొన్ని పాశ్చాత్య దేశాలు మత్తు పదార్ధాలు వినియోగానికి అలవాటు పడి దేశ వినాశనానికి పాల్పడ్డారని తెలియజేస్తూ, మత్తుపదార్ధాలకు అలవాటుపడితే, మత్తుపదార్ధాలు ఇంకా ఇంకా కావాలని దానివల్ల ఆర్థికంగా ఇబ్బంది పడి డబ్బులు కోసం మనకు తెలుసో తెలియకో నేరాలకు పాల్పడుతుంటామని వాటి వల్ల జీవితం సర్వనాశనం చేసుకుంటూ జైలు పాలు అవ్వాల్సి వస్తుందని తెలియజేశారు. గంజాయి కేసుల్లో కఠిన శిక్షలు ఉంటాయని కూడా తెలియజేశారు. మీ చుట్టుపక్కల వారికీ, స్నేహితులకి అందరికి అవగాహనా కల్పించాలని, వీటికి సంభందించిన



సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100/112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. అనతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాలు చేసారు.

సమావేశమైన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాద్ మాట్లాడుతూ గంజాయి అంతే ఏమిటి,వాటివలన కలిగే అనర్దాలు గురించి ప్రతీ ఒక్క విద్యార్ధి అవగాహన కలిగివుండాలని, "ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమవుతుంది?" అనే ఆలోచనతో మొదలవుతుందని, తదుపరి వ్యసనంగా మారి భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. నా పరిసర ప్రాంతాలలో అలా అలవాటు పాలై జీవితం నాశనం చేసుకున్నారని, ఈ దశలో మీరు జాగ్రత్తగా ఉండాలని ఆశిస్తున్నాను అని తెలియజేసారు. తదుపరి వాయిద్యాలు, డిజెతో 'అభ్యుదయం సైకిల్ యాత్ర' సిబ్బంది విశేష జన సందోహంతో పాలకొండ, గోపాలపురం మీదుగా కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తూ విద్యార్ధులు,ప్రజలు, యువతతో ముందుకు సాగినారు. తదుపరి ఈ అభ్యుదయం సైకిల్ యాత్ర విజయనగరం జిల్లా, ఆర్.ఎ.వలస మండలం,సంకిలి గ్రామంలోకి ప్రవేశించింది. ఈ కార్యక్రమంలో పాలకొండ డిఎస్పీ రాంబాబు, పాలకొండ సిఐ ప్రసాద్ రావు, చినమేరంగి సిఐ తిరుపతి రావు, ఎల్విన్ పేట సిఐ హరి, సబ్ డివిజన్ ఎస్సైలు, ఈగల్ సిబ్బంది, స్థానిక మండల నాయకులు, యువత, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

**పాలకొండ (మేజర్ న్యూస్) :** గత రెండుదశాబ్దాలుగా ఫీల్డ్ అసిస్టెంట్ లుగా విధులు నిర్వహిస్తున్నా, నేటి వరకు కనీసవేతనాలుగాని, ఉద్యోగ భద్రతగాని కల్పించలేదని వెంటనే సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవోకు ఆంధ్రప్రదేశ్ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు డి రమణ రావు యూనియన్ నాయకులు కే.నారాయణ రావు మాట్లాడుతూ ఒకేవృత్తిని నమ్ముకుని దశాబ్దాల కాలంపాటుగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వపథకాలను, బాధ్యతతో అమలు చేస్తున్నప్పటికీ తమను గుర్తించకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యనించారు. ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు ప్రారంభించి 20 సంవత్సరాలు గడుస్తున్నా తమకు నేటివరకు కనీస వేతనాలుగానీ,ఉద్యోగ భద్రతగాని, ఈఎస్ఐ,పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించకుండా మ్యాన్ డేస్ పేరుతో ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్న అన్నారు. అంతేకాకుండా,రికార్డులు నిర్వహించేందుకు అవసరమైన రిజిస్టర్లుగాని,స్టేషనరీఖర్చులు కూడా తామేభరించవలసి వస్తుందని అవసరమైన ఏడు రికార్డులకుగాను సుమారు 5000 రూపాయల వరకు ఖర్చు తామే భరిస్తున్నామని వారుఆవేదన వ్యక్తంచేశారు.

అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ లపరిధికాని, యాప్‌ల పనులుకూడా తమతోనే చేయిస్తు న్నారని ఇది ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.తమలో అనేకమంది ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉన్నారని అలాంటి వారికి కూడా కేవలం 5740 రూపాయల వేతనంతో పని చేయించుకుంటూ ఆజీతానికి కూడా ఎలాంటి భరోసా కల్పించకపోవడం తమను బాధిస్తుందన్నారు. ప్రస్తుత విధుల నిర్వహణలో టెక్నాలజీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని 5.జి. సెల్ ఫోన్స్ ఇవ్వాలని మస్టర్లు కూడా ఇవ్వాలని, తన సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎంవి రంగారావు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపించి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.రవి, ఈ.బంగారయ్య, బి.ఆదినారాయణ, యు.ఉజ్జయ్య, ఏ.దమయంతి, శ్రావణి, గౌరీశ్వరి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలి : సీపీఎం డిమాండ్

**జి.ఎం.వలస (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలంలో గిరిజన గ్రామాలకు అన్నింటికి ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగ నాయుడు డిమాండ్ చేశారు గురువారం గుమ్మలక్ష్మీపురం ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గుమ్మ లక్ష్మీపురం లోవ ముఠా గిరిజన ప్రాంతంలో అనేక గ్రామా లకు ఉపాధి పనులు కల్పించడం లేదని వ్యవసాయంలో నూర్పు యంత్రాలు వచ్చిన తరువాత వరి కోతలు 15 రోజుల్లోనే పూర్తయ్యాయని వారి కోతలు లేకపోవడంతో గిరిజనులు వలసలు వెళ్ళిపోతున్నారని ఆయన అన్నారు పనులు కల్పించని గిరిజన గ్రామాలు అన్నిటికీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు సోమవారం నాడు 22వ తేదీన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు అలాగే గత రెండు నెలలుగా పని చేసిన వారికి బిల్లులు బకాయిలు చెల్లించలేదని బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద మన్యం జిల్లాను ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ వేయడానికి తీసుకున్నారన్నారు దీనివలన కూలీలకు పనులు దొరకడం కష్టమవుతుందన్నారు ఇప్పటికే అనేక మందికి జాబ్ కార్డులు రద్దు చేశారని ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి ఉపాధి కూలీలు విసిగిపోయేటట్లు చేసి ఉపాధ ఉపాధి పథకాన్ని పూర్తిగా లేకుండా చేయడానికి చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మండంగి రమణ కోలక అవినాష్ కుమార్ పువ్వల తిరుపతిరావు బిడ్డిక శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



**నెల్లిమర్ల, డిసెంబరు 12, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట సముద్రపు వీధిలో రూ.11.50 లక్షలు నిధులతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రహదారికి చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు గురువారం శంకుస్థాపన చేశారు. చైర్ పర్సన్ బంగారు సరోజిని మాట్లాడుతూ నగరపంచాయతీ 20 వార్డుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఎమ్మెల్యే లోకం నాగమాధవి సహకారంతో కౌన్సిల్ ఆమోదంతో అభివృద్ధి పనులు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కో ఆప్షన్ సభ్యులు మాత సంధ్య రాణి, జనసేన నాయకులు నల్లి చంద్రశేఖర్, ఇన్చార్జి కమిషనర్ టి.జయరాం, డీఈ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఆర్ఎస్‌లో జిల్లా ర్యాంకు మెరుగుపరుస్తాం : జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్



**విజయనగరం (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం చేప డుతున్న ఐవిఆర్ఎస్ సర్వేలో జిల్లా ర్యాంకును మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ అన్నారు. రేషన్ సరకులను నిర్ణీత సమయంలోగానే ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహిస్తున్నామని చెప్పారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, జేసీలతో చీఫ్ సెక్రటరీ విజయానంద్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీలో జిల్లానుంచి జాయింట్ కలెక్టర్ పాల్గొని, వివిధ శాఖల కార్యక్రమాల్లో జిల్లా పరిస్థితిని వివరించారు. పలువురు జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బాలబాలికలకు ఆటల పోటీలు



**పలాస, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన 76 వ పలాస నియోజకవర్గ స్థాయి అంతర పాఠశాలల బాలబాలికల ఆటల పోటీలలో భాగంగా మొదటి రోజు బాలికలకు కబడ్డీ,వాలీబాల్,కోకో,బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్ అలాగే బాలురకు అథ్లెటిక్స్ సీనియర్ మరియు జూనియర్ విభాగంలో పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు టి.హేమరావు, ఎంపీడీఓ రమేష్ నాయుడు, ఎస్ఎంసీ చైర్మన్ బి.లక్ష్మీపతి, సర్పంచ్ డి. పద్మావతి, ఎంపీటీసీ డి.మోహనరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దువ్వాడ హేంబాబు చౌదరి,ఎంఈఓ బి.వెంకటరమణ, గ్రామ పెద్దలు జయరాం చౌదరి, చక్రవర్తి, ఉపేంద్రరావు, నీలరావు, అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయులు పి. తవిటయ్య, కే. హరిబాబు, పి. గజేంద్ర, జే. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డైరీ – పలాస



**పలాస, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** పలాస శాసనసభ్యులు గౌతు శిరీష శుక్రవారం కార్యక్రమాల వివరాలు.ఉదయం 9.30 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ నేతాజీ నగర్ సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పద్మనాపురం కాలనీ లో ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10.30 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కీర్తి రాయ చెరువు వద్ద వెంకటేశ్వర కాలనీ లో సీసీ డ్రైన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11.00 గంటలకు వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగే నియోజకవర్గస్థాయి గ్రీక్స్ ఆటల పోటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 12.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సబ్ ట్రెజరీ ఆఫీస్ (తహసీల్దార్ ఆఫీసు పక్కన) జరిగే ఎంఐజి లేఅవుట్ లాటరీ కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం 5.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ముత్యాలమ్మ కోనేరు పార్క్ లైటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

## తొలిసూరుపల్లి శ్రీ రామకృష్ణ మఠంలో ఘనంగా శారదా మాత జయంతి ఉత్సవాలు



**టెక్కలి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలం తొలిసూరుపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రామకృష్ణ మఠంలో ఘనంగా శారదా మాత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. శ్రీ రామకృష్ణ మఠం అధ్యక్షులు నూక కనకారావు ,కార్యదర్శి సిగిలిపల్లి పురుషోత్తం ఠాగూర్ ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు మరియు భజన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో బగాది రామకృష్ణ,హరిశ్చంద్రరావు, తమ్మినేని ఆనందరావు, రటి ప్రకాష్ రావు సత్తారూ రవిబాబు, రంగారావు మాస్టారు ,ఎండ నిమ్మరావు మొదలగు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దృష్టికి గిరిజన సమస్యలు



**మెళియాపుట్టి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలములో గిరిజన గ్రామాలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కు జనసేన నాయకులు లక్ష్మీపురం కిరణ్ కుమార్ గురువారం పాతపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే డియర్ డిపోలు శిథిలావస్థకు చేరాయని ఎమ్మెల్యేకు వివరించారు. దబారు ,నేలబంతు ,అర్ధనాపురం గ్రామాలలో ఉన్న డిఆర్ డిపోలు శిథిలావస్థకు చేరాయని అన్నారు. నేల బొంతు నుండి గొట్టిపల్లి, నందవ నుండి భరణికోట గిరిజన గ్రామాలకు రహదారి పూర్తిగా పాడైపోయాయని రహదారులు అభివృద్ధి చేయాలని, త్రాగునీరు, మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే ఎంజిఆర్ సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కిరణ్ కుమార్ తెలిపారు.

## వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కు భూమి పూజ

### – కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం




**శ్రీకాకుళం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కోసం సూర్య మహల్ జంక్షన్ వద్ద భూమి పూజ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. వాజపేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 19 శ్రీకాకుళం జిల్లా లో జరగబోయే అటల్ –మోదీ సూపరిపాలన యాత్ర విజయవంతం కావాలని కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. సిరిపురం మాట్లాడుతూ అటల్ బెహారీ వాజపేయి ప్రధాని హయాం లో పేద బడుగు వర్గాల ప్రజలు అభ్యున్నతికి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశం అగ్రస్థానంలో నిలిపాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాల్ ,అధికార ప్రతినిధి పూడి తిరుపతి రావు,అట్టాడ రవి బాబ్జి,బిర్లంగి ఉమా మహేశ్వర రావు ,చింతు పాపారావు,రెడ్డి నారాయణ రావు,సురేష్ బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం శక్తి బృందం అవగాహన




**పలాస, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మహిళలు,బాలికల భద్రత కోసం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం శక్తి టీం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆపద సమయంలో ఎలా తమను తాము రక్షించుకోవాలి? చట్టాలపై అవగాహన, డ్రగ్స్ పై అప్రమత్తత,రహదారి భద్రత తదితర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. నరసింహమూర్తి,శక్తి టీం ఇన్ ఛార్జి, ఏఎస్ఐ ఎస్.బైరాగి,కానిస్టేబుల్స్ బి. ధనలక్ష్మి, కె. వాసుదేవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనముగా శ్రీకాంత్ జన్మదినోత్సవ వేడుకలు



**మెలియాపుట్టి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలో వైసీపీ నాయకులు రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం ఘనముగా నిర్వహించారు. ముందుగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆయన పేరిట వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పి హెచ్ సి లో రోగులకు పండ్లు, రొట్టెలు,పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడి అప్పారావు, గణేష్ ప్రధాన్, రవ్వల గణపతి రావు, ఋషి, బోసి రామారావు, పి. చంద్రరావు, నక్కల కిరణ్ కుమార్ రెడ్డి,చిన్నారావు ,జడ్డేటి కృష్ణ, సత్యం, నక్క వెంకటరావు, ఢిల్లీ రావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కలపాకలో ఎన్టిపిసి ఉచిత కంటి వైద్య శిబిరం

**పరవాడ, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** సింహాద్రి ఎన్టిపిసి తవణ సామాజిక బాధ్యత నిధి నుండి సమీప గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేస్తోందని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎన్టిపిసి సాంకేతిక జీఎం పద్మప్రియ అన్నారు గురువారం కడపలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.525 లబ్దిదారులకు హాజరవుతున్నారు. శిబిరం 395 ఉచిత కళ్ళజోళ్ళు, 239 మందికి అవసరమైన మందులను అందించింది మరియు కంటిశుక్లం మరియు ఇతర ప్రత్యేక శస్త్రచికిత్సలకు 39 మంది రోగులను గుర్తించింది, ఇది రెండు ఉచిత ఆపరేటివ్ డోర్స్టెప్ చెక్-అప్స్ తో శంకర్ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నామని ఎన్ టి పి సి అధికారులు ప్రకటించారు. ఈ వైద్య శిబిరంలో కలపాక సర్పంచ్ బొండా కనకారావు, ఎన్టిపిసి సిఎస్ఆర్ అధికారులు శంకర్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం

**- మధ్యవర్తుల దోపిడీతో రైతులు దగా**

**- మీడియా సమావేశంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**



**ఆమదాలవలస, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** ధాన్యం కొనుగోలు విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యాన్ని చవిచూస్తోందని, రైతులు తీవ్రమైన దగా పాలవుతున్నారని మాజీ స్పీకర్, వైసీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. ఆమదాలవలసలోని తన స్వగృహంలో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత ధాన్యం కొనుగోలు విధానంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన కొనుగోలు విధానం లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పంట చేతికి వచ్చాక రైతులకు ప్రభుత్వం ఏ సహాయమూ చేయడం లేదన్నారు. కొంటే కొంటామన్న చెప్పిన మాటకైనా నిలబడడం లేదని ఆక్షేపించారు. స్పష్టమైన పాలసీ లేకపోవడం రైతులను దోపిడీకి గురిచేస్తోందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మధ్యవర్తులు, దళారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యవర్తులు రైతుల చెమట చిందించి పండించిన ధాన్యాన్ని తమకు వచ్చిన కాడికి దోచుకుంటున్నారన్నారు. ఎక్కడ చూసినా బరువు కోతలు, తేమ పేరుతో మోసాలు ప్రభుత్వం చూస్తూ మౌనంగా ఉందని మండిపడ్డారు. సొసైటీల నుండి మిల్లుల వరకు అన్ని దశల్లో రైతులకు న్యాయం జరగకపోవడం, పంట నాణ్యత ఎంత బాగున్నా ధరలో అయాచిత కోతలు విధించడం వలన రైతులు భారీ నష్టం చవిచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వం వెంటనే ప్రత్యక్ష చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. కానీ ప్రభుత్వం తిరస్కరిస్తే, రైతుల పక్షాన తామే పోరాటం చేస్తామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన పాలసీ ప్రకటించాలని, మధ్యవర్తుల దోపిడీపై ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరను రక్షించే విధంగా మిల్లుల కార్యకలాపాలను పర్యవేక్షించాలని కోరారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వ్యవస్థ పూర్తిగా అవినీతి పాలు అయిందని, మిల్లర్లు, సంబంధిత అధికారులు, మిల్లర్ల యూనియన్ ప్రతినిధులు కలిసి రైతును బహిరంగంగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతుల నుండి 3 నుంచి 4 కిలోల వరకు అదనంగా తీసుకుంటున్నారని,అన్ని వైపుల నుంచి ఫిర్యాదులు వస్తున్నా,సివిల్ సప్లై శాఖ మాత్రం చేతులు ముడుచుకుని కూర్చుందని ఎద్దేవా చేశారు.ఒక్కో బియ్యం లారీపై సివిల్ సప్లై అధికారులు 2,500 రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడం చాలా బాధాకరమని, ఈ డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళ్లాయో నిగ్గుతాల్చాలని కోరారు. ఎవరి అనుమతితో వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇది నేరుగా రైతులపై భారం పడే అక్రమ వసూళ్లేనని పేర్కొన్నారు. జిల్లాలోని గోడౌన్స్ అన్నీ ఎఫ్‌సీ డబ్ల్యూ సి ద్వారా అద్దెకు తీసుకున్నప్పటికీ, నిర్వహణ బాధ్యత పూర్తిగా ఓనర్లకే అప్పగించడం, వారు ఒక్కో బియ్యం లారీపై 400 రూపాయలు వసూలు చేయడం వ్యవస్థలో అక్రమాలు ఎంత లోతుగా ఉన్నాయో చెప్పక చెబుతుందని మాజీ స్పీకర్ వ్యాఖ్యానించారు. ధాన్యం రైస్ మిల్లులకు తరలించేటప్పుడు ట్రాన్స్‌పోర్టర్లు 10 రూపాయల 'లంచం' తీసుకుని మిల్లర్లకు సేవలు అందిస్తున్నారంటే వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని ఆయన విమర్శించారు. మిల్లులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులపై 10 శాతం పన్ను ముసుగులో మంత్రి సోదరులు, వారి అనుచరులు, అసోసియేషన్ పేరుతో 8 కోట్ల రూపాయలు వసూలు చేసేరనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార దుర్వినియోగం లేకుండా ఒక రూపాయి కూడా కదలని పాలనగా మారిందని ధ్వజమెత్తారు. రైతు శ్రమను కాపాడాల్సిన వారితో కలిసి దోపిడీ చేస్తున్న వ్యవస్థను తక్షణమే కూలదోసే బాధ్యత జిల్లా కలెక్టర్‌దేనని, కానీ ఇప్పటివరకు కలెక్టర్ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు.జెసి స్థాయిలో కూడా సమస్యలను నిదానంగా తీసుకోవడం, ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వల్లే ఇటువంటి అవినీతి విలయ తాండవం చేస్తుందని తమ్మినేని ఆరోపించారు. జిల్లాలో ఇప్పటికే 30 గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు అవినీతి,అధిక భారం,లైసెన్స్ సమస్యలతో మూతపడిన పరిస్థితిలో,ఇదే విధంగా కొనసాగితే రైస్ మిల్లులు మూసుకునే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఒంపోలులో సిమెంట్‌రోడ్డుకు శంకుస్థాపన



**మునగపాక, డిసెంబర్ 11 మేజర్‌న్యూస్:** మండలం లో ఒంపోలు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో రెండు సిసి రోడ్ల నిర్మాణం గురువారం భూమి పూజ నిర్వహించారు, అంచనా విలువ 10 లక్షలు తో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణమునకు మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ టెక్కలి పరశురాం, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు ఉలింగల వరాసత్య లు శంకుస్థాపన చేశారు,ఈ కార్యక్రమంలో ఒంపోలు గ్రామ సర్పంచ్ సూరీ అప్పారావు, మాజీ వైస్ ఎంపీపీ ఉలింగుల గోవిందు , బొండా నాగేశ్వరరావుబొద్దపు సాంబ శివ, వైస్ సర్పంచ్ సత్తిబాబు, తోట బాలరాజు, పూర్ణచంద్రరావు, బొద్దపు ఈశ్వరరావు, తోట సీతారాం, గన్ రెడ్డి విజయ్, దాసరి మోహన్ రావు, మారిశెట్టి నాగ వెంకట సత్యనారాయణ, దాసరి భూషణ్, , శ్రీనివాసరావు, జగ్గ సత్యనారాయణ, మంత్రి గణేష్, పుల్ల శ్రీనివాసరావు, రంగనాయకులు, ఉలింగుల రమణ, ఉలింగల అప్పారావు, ఉలింగుల దేవుళ్ళు, అప్పలనాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎం జగన్నాథపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**



**అచ్యుతాపురం, డిసంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో ఎం జగన్నాథపురం లో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రోత్సాహంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఉషా ప్రైమ్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కేఎంజే శ్రీనివాసరావు, జనరల్ వైద్యులు డాక్టర్ సూర్య చక్రవర్తిచే వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు సర్పంచ్ కరెడ్ల బుల్లెమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎముకుల స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న వారిలో మాజీ సర్పంచ్ కరెడ్ల సూర్య ప్రకాష్, ఉప సర్పంచ్ సేనాపతి వెంకటేష్,విసం నానాజీ, గౌతు రాంబాబు, పైల రాంబాబు ఉన్నారు.

# కైట్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



**అచ్యుతాపురం, డిసంబర్ 11, మేజర్‌న్యూస్:** రిటైర్డ్ కెమిస్ట్రీ అధ్యాపకులు రామ్మోహన రావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయన విద్యార్థులకు క్యాన్సర్ రావడానికి గల కారణాలు, దాన్ని ముందుగా గుర్తించే విధానం, నిరోధక చర్యలు వంటి ముఖ్యమైన విషయాలను వివరించి అవగాహన కల్పించారు. పొగాకు, మద్యపానం. అనారోగ్యకర ఆహారం, వ్యాయామం లేకపోవడం, అధిక బరువు, కాలుష్యం / కెమికల్స్ వైరస్‌లు హెచ్ పి వి ( హెచ్ పి వి, హెపీ.. బి) సూర్యరశ్మి (యు వి రైస్)ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలియజేసారు ,పొగ త్రాగడం మానడం ఆరోగ్యకరమైన ఆహారం తినడం నిత్య వ్యాయామం చేయడం మద్యపానాన్ని తగ్గించడం బరువు నియంత్రించడం అవసరమైన టీకాలు వేయించుకోవడం క్రమం తప్పని ఆరోగ్య తనిఖీలు సూర్యరశ్మి నుండి రక్షణ వంటి ద్వారా క్యాన్సర్ ను నిరోధించవచ్చు అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో రిటైర్డ్ అగ్రికల్చరల్ సైంటిస్ట్ శ్రీ వీరభద్ర రావు మరియు రిటైర్డ్ ఇంజినీర్ శ్రీ జగన్నాధ రావు కాలేజ్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి డైరెక్టర్స్ విల్లూరి ప్రసాద్, అడిగర్ల శంకరరావు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటి వ్యాధులు వచ్చి కొండకర్లలో ఐదు ఆవులు మృతి

**- పరిశీలించిన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు**



**అచ్యుతాపురం, డీసంబర్ 11, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా లో పశువులకు గాలి కుంటి వ్యాధి జబ్బులు వచ్చి కొండకర్లలో ఐదు ఆవులు చనిపోయాయి అనే గ్రామాల్లో ఐదు లీటర్ల నుండి పది లీటర్ల ఇచ్చే రెండు మూడు లీటర్ల పడిపోయాయి రైతాంగానికి 5000 నుండి 20 వేలు వరకు మందులకు ఖర్చు అవుతుంది అయినా వెటర్నరీ డాక్టర్లు గాని జిల్లా జెడి గాని కనీసం పర్యవేక్షణ కూడా చేయలేదు సచివాలయం డాక్టర్లు గోపాల్ మిత్ర వారి నామ మాత్రం వైద్యానికి వేలు ఖర్చు అవుతున్నాయి జబ్బులు తగ్గడం లేదు ఈరోజు అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేటలో రైతు సంగం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు ఆవులు పరిశీలించి పోలవరం పారినాయుడు ఆవు గత రెండు నెలల కాలం నుంచి 20 వేల రూపాయలు మందులు ఖర్చుపెట్టిన తగ్గలేదు సరి కదా ఐదు లీటర్లు ఇచ్చే ఆవు చనిపోవడానికి సిద్ధంగా ఉంది ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దిగివచ్చి ఈ జబ్బులను అరికట్టాలని రైతులు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

# బాల్య వివాహాలు చేయడం నేరం

**- టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వండి - ఎల్ సి పి ఓ రమాదేవి**

**అనకాపల్లి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు చేయడం నేరమని, టోల్ ఫ్రీ నంబర్లకు ప్రజలు సమాచారం ఇవ్వవచ్చు అని ఎల్ సి పి ఓ రమాదేవి అన్నారు. బాల్య వివాహ ముక్త భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి టౌన్ గర్ల్స్ హై స్కూల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రుధిర రాణి, సోషల్ టీచర్ అర్జున్, ఎల్పిపిఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ సి పి ఓ రమాదేవి మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 181 గురించి వివరించారు. చైల్డ్ మ్యారేజ్ చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు కోసం విద్యార్థినులకు వివరించారు.



# బి.వి.కె లో గోష్ పథ సంచలన్




**అరకులోయ, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** స్థానిక విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల (బివికె)లో గోష్ పథ సంచలన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. భారతీయ విద్యా కేంద్రం స్వర్ణోత్సవాలు పూర్తయిన సందర్భంగా పాఠశాల ఆవరణలో గోష్ పథ సంచలన్ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ పథ సంచలన్ కార్యక్రమం స్థానిక విజ్ఞానభారతి పాఠశాల వద్ద ప్రారంభమై ప్రధాన రహదారి మీదుగా అభయ ఆంజనేయస్వామి ఆలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విజ్ఞాన భారతి పాఠశాల నుంచి 50 మంది విద్యార్థులు,పాడేరు విజ్ఞాన భారతి పాఠశాల నుంచి 60 మంది విద్యార్థులు, చింతపల్లి విజ్ఞాన భారతి పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గోష్ పథ సంచలన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పి. వెంకటపతి రాజా,భారతీయ విద్యా కేంద్రం డైరెక్టర్ ఏ.వి.యస్.ఆచార్యులు, కార్యనిర్వాహణ అధికారి, సి.హెచ్.గోపినాథ్, మాజీ కరస్పాండెంట్ ఎన్.శ్రీను, సమితి శారీరాక్ ప్రముఖ్, కె.కృష్ణరావు,కరెస్పాండంట్, పాఠశాల ప్రధానచార్యులు కె.వెంకట్ రావు,పాడేరు ప్రధాచార్యులు,ఏ.వై.ఆచారి, అరకులోయ, పాడేరు, చింతపల్లి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బస్కీలో మెగా టోర్నమెంట్



**అరకులోయ, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలోని మారుమూల గిరిజన గ్రామం బస్కీలో క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ మెగా టోర్నమెంట్ ను ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు.మోహన్ ప్రారంభించారు. శ్రీరామ ఉయ్యాల పండుగ సందర్భంగా సంక్రాంతి స్పెషల్ బి.పి.ఎల్ మెగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు గ్రామ పెద్దలు విలేకరులకు తెలిపారు. యూత్ అసోసియేషన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మెగా టోర్నమెంట్ లో గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేయనున్నారు.

# బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం

## – మండల స్థాయి సీఎం పిఓ ల సమావేశం




**నందిగాం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** నందిగాం మండలంలో గల అన్ని గ్రామాల్లో బాల్య వివాహ ముక్త్ భారత్ లో భాగంగా బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మించాలని, ఇది మన అందరి బాధ్యత అని టెక్కలి సిడిపిఓ విద్య గ్రామాల్లో ఉండే అంగన్వాడీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గృహ సందర్శన చేసేటప్పుడు బాల్యవివాహాలు చట్టాల కోసం పూర్తిగా గ్రామస్తులకు వివరించాలని అన్నారు. నందిగాం మెడికల్ ఆఫీసర్ గారు మాట్లాడుతూ పర్సనల్ హై జీన్స్, అనేమియా గురించి పూర్తిగా వివరించారు. ఎంఈఓ గారు మాట్లాడుతూ యువ, సఖి గురించి వివరించారు. వెలుగు ఏపీఎం గారు గ్రామస్థాయిలో ఉన్న వివో ఎస్ లను డిసైనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఆసుపత్రి వైద్యాధికారి హారిక, ఎం సి ఓ నరసింహులు, డిప్యూటీ తాసిల్దార్ డిప్యూటీ ఎంపీడీవో , వెలుగు ఏపీఎం, అంగన్వాడి సూపర్వైజర్ జలజాక్షి శారద మరియు పలువురు పంచాయతీ సెక్రటరీలు వీఆర్వోలు ఏఎన్ఎంలు హాజరయ్యారు.

# రేపటి నుండియే పాడేరు మరియు రంప చోడవరం లో డివిజన్ స్థాయి టీచర్స్ టోర్నమెంట్ క్రీడా పోటీలు



**పాడేరు, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడ రేపటి నుండి అనగా 13-12-2025 నుండి 14-12-2025 వ తేదీ వరకు అనగా రెండు రోజులు డివిజన్ స్థాయి టీచర్స్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది,, ఈ పోటీల్లో పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళ ఉపాధ్యాయునిలకు త్రో బాల్ పోటీలు ఉంటుందని, జిల్లా విద్యాశాఖ అధికారి, శ్రీ పి బ్రహ్మకి రావు, మరియు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీ పాంగి సూరిబాబు, ఒక సంయుక్త ప్రకటనలో తెలియ జేశారు. వారు మాట్లాడుతూ మండల స్థాయిలో ఎవరైతే సెలెక్షన్ అయి ఉంటారున వారు మాత్రమే 5 డివిజన్ స్తాయిలో క్రీడా పోటీలలో పాల్గొనాలని అన్నారు, డివిజన్ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచిన వారిని జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందని మరల ఎవరైతే జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరుస్తారో వారికి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు .

# స్వగ్రామానికి వస్తూ మత్స్యకార యువకుడు మృతి

**సంతబొమ్మాళి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో లక్కివలస ఎంపీటీసీ చింతల రాజులు కుమారుడు చింతల సంతోష్(26) అనే మత్స్యకార యువకుడు స్వగ్రామానికి వస్తూ రైలులో మార్గమధ్యంలో గుండెపోటుతో గురువారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే పీజీ జియాలజిస్ట్ విభాగంలో హిమాచల్ ప్రదేశ్ లో సంతోష్ ఉద్యోగం చేస్తున్నారు. అక్కడినుంచి స్వగ్రామం గెద్దలపాడు గ్రామానికి రావడానికి బుధవారం



ట్రైన్ లో బయలుదేరారు. మార్గమధ్యంలో గురువారం ఉదయం నాగపూర్ సమీపంలో వచ్చేసరికి రైల్లో గుండెపోటుతో రావడంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు మరణ వార్త తెలియడంతో తండ్రి చింతల రాజులు అతని భార్య ఆదిలక్ష్మి కన్నీరు మున్నీరుగా ఏడ్చారు. చేతికి అంది వచ్చిన కొడుకు హఠాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రులు రోదనలు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరుతుందని స్థానికులు అంటున్నారు.

# శ్రీముఖ లింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ. 8,10,214/-



**జలుమూరు, డిసెంబర్ 10, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగేశ్వర స్వామి ధర్మ హుండీని గురువారం లెక్కించగా రూ, 8,10,214/- ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో టి ఏడుకొండలు పేర్కొన్నారు. ఈ ఆదాయము 74 రోజులుగాను వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపుకు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వారి ఆదేశాల మేరకు పర్యవేక్షణకు మందస గ్రూపు వారి దేవాలయము కార్యనిర్వహణ అధికారి ఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిపారు. ఈ హుండీ లెక్కింపునకు ఆలయ అర్చకులు,సత్యసాయి సేవా సమితి సభ్యులు,భక్తులు, సిబ్బంది, అర్చక సంఘం ప్రెసిడెంట్ ఎస్వి చలం పాల్గొన్నారు.

# 44 మంది అంగన్వాడీలకు పదోన్నతి

## – ఎమ్మెల్యేచే నియామక ఉత్తర్వులు –సెల్ ఫోన్లు అందజేత



**రకులోయ, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు, చిన్న అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి(అప్ గ్రేడ్)కల్పించింది. అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి,అరకులోయ, డుంబ్రిగుడ సమగ్ర శిశు సేవా అభివృద్ధి సంస్థ(ఐ సి డి ఎస్)లకు చెందిన మెయిన్,మినీ కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు పదోన్నతులు(అప్ గ్రేడ్) పొందారు. నియోజకవర్గంలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్టులలో గత కొన్నేళ్ళుగా అంగన్వాడీ కార్యకర్తలుగా పనిచేసి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో అపారమైన అనుభవం సంపాదించుకున్న అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించి ఎట్టకేలకు పదోన్నతి కల్పించింది. రాష్ట్ర, జిల్లా సమగ్ర మహిళా శిశు అభివృద్ధి సేవా సంస్థ ఉన్నతాధికారులు అంగన్వాడీ కార్యకర్తలను ఎంపిక చేసి పదోన్నతుల జాబితాతో కూడిన ఉత్తర్వులను తాజాగా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో పదోన్నతులు పొందిన 44 మంది మెయిన్, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం నియామకపు ఉత్తర్వులు,సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు,గర్భిణులు,బాలింతలుఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలని సూచించారు. పదోన్నతులు పొందిన అంగన్వాడీ కార్యకర్తలపై మరింత బాధ్యత పెరిగిందని,ఈ మేరకు దీన్ని దృష్టిలో పెట్టుకొని విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రేగం. మత్స్యలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఐసిడియస్ అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ ప్రాజెక్టు అధికారులు ఎన్. సుగుణ, సి. హెచ్. లక్ష్మీ లావణ్య, ఎస్తేరు రాణి,సూపర్ వైజర్లు ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రిక్స్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత




**కొత్తూరు, డిసెంబర్ 10, మేజర్‌న్యూస్:** కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహించిన 76 వ నియోజకవర్గ స్థాయి గ్రిక్స్ ఆటలపోటీల విజేతలకు మండల పరిషత్ వైస్ ప్రసిడెంట్ దేశం పార్టీ నేత యల్ తులసీ వర ప్రసాదరావు విజేతలకు బహుమతులు అంద జేశారు. వాలీబాల్, బ్యాట్ మెంటేన్, కోకో, వివిధ క్రీడల్లో గెలుపొందిన కొర్సవాడ, అవలంగి చాపర తదితర పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. బహుమతి ప్రధాన కార్యక్రమానికి పాఠశాల యజమాన్యం తులసీ వర ప్రసాదరావుని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న విధ్యార్థులు ఇదే క్రీడా స్ఫూర్తి కొనసాగించి ఉత్తమ క్రీడాకారులు గా తమ ప్రతిభ చూపాలని ఆయన కోరారు. క్రీడా విజేతలకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం వై గోవిందరావు, యల్ తులసీ వర ప్రసాదరావు, మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు, రిటైర్డ్ టీచర్ కనపాకాల నారాయణ రావు పడాల వెంకట కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విజేతలు పాల్గొన్నారు.

## అస్మిత రగ్బీ జిల్లాస్థాయి ఎంపికలు అచ్యుతాపురంలో జరిగాయి



**అచ్చుతాపురం, డీసంబర్ 11, మేజర్‌న్యూస్:** అస్మిత రగ్బీ జిల్లాస్థాయి ఎంపికను భోగాపురం గ్రౌండ్ లో అనకాపల్లి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సెలక్షన్ ట్రైల్స్ కి 8విద్యాసంస్థల నుంచి 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కూండ్రపు వెంకునాయుడు సెలెక్షన్స్ ప్రారంభించారు తదినంతరం రాష్ట్రస్థాయి క్రీడాకారులకి 15 మందికి షూస్ అందజేసి ప్రోత్సహించారు, ఆయన మాట్లాడుతూ రగ్బీ ద్వారా విద్యా, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రగ్బీ 3% కోటాను కల్పించిందని తెలియజేశారు జిల్లాస్థాయి ట్రైల్స్ లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తదినంతరం జిల్లా రగ్బీ కోచ్ వెంకట్ క్రీడాకారులను 8 జట్లుగా విభజించి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను 20 మందిని ప్రాపబుల్స్ కి తీసి వారిలో మళ్లీ జట్టుకి నలుగురు చొప్పున ఉన్నతమైన నైపుణ్యం ఉన్న క్రీడాకారులనీ రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది వివరాలు అండర్ 15 విభాగం లో అనిమిరెడ్డి అర్చన లాలం చైత్ర – శ్రీ భవాని విద్యానికేతన స్కూల్ కావ్య, చౌడువాడ స్కూల్ కె .లాస్య శ్రీ స్టాండబయ్ బి. నాగరత్నం అండర్ 18 విభాగంలో బొడ్డి కుసుమ –శ్రీ గురుజాడ అప్పారావు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బి.ఇందు, జి. దుర్గాభవాని – ఎం జె పురం స్కూల్ జి సుధా – చౌడవాడ స్కూల్ సీనియర్ విభాగంలో ధర్మ రెడ్డి వసంత రొంగలి దీపిక –డా. లంకపల్లి బుల్లయ్య కాలేజ్ రాజన్న బాల – అచ్యుత డిగ్రీ కాలేజ్ విష్ణు ప్రియ – కైట్స్ జూనియర్ కాలేజ్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎన్ వి జగదీష్ ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు జిల్లాస్థాయిలో ఎంపికైన వారు ఈ ఆదివారం 14 తేదీన గుంటూరు లో జరగబోతున్న రాష్ట్రస్థాయి ఎంపికలో పాల్గొంటారని జిల్లా రగ్బీ అసోసియేషన్ కోశాధికారి రమేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం జె పురం స్కూల్ పి డి ధర్మిరెడ్డి రాజు , చౌడువాడ స్కూల్ పి డి తిరునాధరావు, కైట్స్ స్కూల్ పి డి శివాజీ మరియు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు




**మునగపాక, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఏపీ పాటిపల్లి మోడల్ స్కూల్ లో గురువారం విద్యార్థులతో ప్రిన్సిపాల్ పి పి ఎస్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో చైల్డ్ రైట్స్,సైబర్ క్రైమ్, రోమన్ ట్రాకింగ్, ఫ్యామిలీ రిలేషన్స్, తదితర అంశాలపై అనకాపల్లి మహిళా ఎస్సై రాములమ్మతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై రాములమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి వినియోగంపై విద్యార్థులు ఎదుర్కొంటున్న రకరకాల వ్యాధులు, మానసిక అస్థిరత, మొదలగు విషయాలను ఉదాహరణలతో వివరించారు, వన్ స్టాప్ సెంటర్ ఇన్చార్జ్ కే సరస్వతి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న హక్కులను, చట్టాలను, వాటిని ఏ విధంగా పరిరక్షించుకోవాలని వివరించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి పి ఎస్ శ్రీలక్ష్మి, డాక్టర్ వి ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ టి హేరాలాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి




**మునగపాక, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి,రెవెన్యూ డివిజన్ పై ఉద్యమం పోరాటం రిలే నిరాహారదీక్షలు, గురువారం నాల్గవరోజు భాగంగా గ్రామాలుటి. సిరసపల్లి, వెంకటాపురం, తోటాడ గవర్లఅనకాపల్లి, మడకపాలెం, చెర్లోపాలెం, గ్రామ ప్రజలునిరాహారదీక్షల భాగంగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించాలని ఆ భగవంతుడు సింహాద్రి అప్పన్న స్వామి వారి సేవగరిడి ద్వారా ప్రార్థిస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలోమండలం పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి ఆచ్చినాయుడు ,జడ్పిటిసి పెంటకోటసోమ సత్యనారాయణ, సర్పంచులు సుందరపు తాతాజీ, దొడ్డి కోటేశ్వరరావు, బిశెట్టి గంగ అప్పలనాయుడు, దిమ్మల అప్పారావు, కాండ్రేగుల నూకరాజు,ఎంపీటీసీలు,సూరిశెట్టి రాము,మొల్లేటి నారాయణరావు, దొడ్డి వరాహ,ఇల్లా నాగేశ్వరరావు, కోనపల్లి రామ మోహన్ రావు,ఆడారి కాశి బాబు, ఎం జె నాయుడు,అభిమానులు, పార్టీలకు అతీతంగా తదితరులు,పెద్ద ఎత్తున హాజరై రిలే నిరాహారదీక్షలు సంఘీభావం తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి సిఐటియు



**వి మాడుగుల, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని పంచాయతీ కార్మికులకు హెల్త్ అలవెన్స్ 4000 రూపాయలు ఇవ్వాలని 1999 లో కో 551 జీవన గుర్తింపు కార్డులు కనీస వేతనం 21000 పిఎఫ్ ఈ ఎస్ ఐ అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు ఎంపీడీవో ఆఫీస్ లో జి గోపాల్ రావు కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సి ఐ టి యు డివిజన్ నాయకుడు ఆర్ దేవుడు నాయుడు వ్యవసాయ కార్మికుల సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు కే భవాని గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి. ఇ ర ట. నరసింహమూర్తి మాట్లాడుతూ మాడుగుల మండలంలో ఉన్నటువంటి పంచాయతీ కార్మికులకు వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోర్టు ఇచ్చిన జీవోను అమలు చేయాలని పంచాయతీ కార్మికుల జీతాలు కూడా ప్రతి నెల ఇవ్వలేదు జీతాల సకాలంలో రాక కొత్త అప్పులు పుట్టగా కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని నెలనెలా నెల నెలా హెల్త్ అలవెన్స్ తో పదివేల రూపాయలు ఇవ్వాలని విధు లో నుంచి తొలగిపోయిన కార్మికులను తిరిగి విధులో కి తీసుకోవాలని మూడు నెలల నుండి 8 నెలల వరకు జీతాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే కార్మికులకు చెల్లించాలని రాజకీయ వేధింపులు ఆపాలి పంచాయతీ కార్మికులకు రక్షణ కల్పించాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ కార్యదర్శి ఏ ల్బూరి ఈశ్వరరావు అప్పారావు కామరాజు కృష్ణ సూరిబాబు అధిక సంఖ్యలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సీఐటీయూ అఖిల భారత మహాసభలు జయప్రదం కై ముఠా కార్మికులు విరాళం




**అచ్చుతాపురం, డీసంబర్ 11, మేజర్‌న్యూస్:** సీఐటీయూ అఖిల భారత మహాసభలు జయప్రదం కావాలని ఎస్ ఈ జెడ్ పైలవాని పురం ముఠా కార్మికులు 10000 విరాళం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము మాట్లాడుతూ కార్మికులు పక్షాన నిరంతరం పోరాడుతున్నా సి ఐ టీ యు జాతీయ మహాసభలు మొదటి సరిగా విశాఖ పట్నంలో జరుగుతున్నవి. ఈ మహాసభల కు అన్ని రాష్టాలుండి, విదేశాలుండి 1500 మంది కార్మిక ప్రతినిధులు వస్తారు. కార్మికులు ఎదుర్కొనే సమస్యల ను చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తారు. జనవరి 4 ఆదివారం %=ఖ% బీచ్ లో లక్షమందితో బహిరంగ సభ, డిసెంబర్ 27నుండి జనవరి 7వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయిసినిమా నటులు,ప్రకాష్ రాజ్, కమలహసన్,గాయకలు గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, మంగ్లీ వెంకన్నతదితరులు హాజరు కానున్నారు. కావున కార్మికులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ముఠా సంఘం నాయకులు లాలం లక్ష్మణ్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లాల నరసింగరావు, వాసు ,, బాబులు ,చొక్కాకుల సూరిబాబు, ఎల్ సన్నీ బాబు, ఆర్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహ విద్యార్థినులు తిరిగి హాస్టల్స్‌కు రండి

**– ఏ.ఎస్ డబ్ల్యూ బాబురావు**



**రావికమతం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఇళ్లకు వెళ్లిన విద్యార్థినిలు తిరిగి వసతిగృహానికి రావాలని ఏ ఎస్ డబ్ల్యూ బాబురావు కోరారు. రావికమతం ఎస్సీ గర్ల్స్ హాస్టల్లోని విద్యార్థినిలను కోతులు గాయపరచడంతో హాస్టల్ వదిలి ఇళ్లకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన వసతి గృహాన్ని, ఇళ్లకు వెళ్లిన విద్యార్థినిలను, గాయపరిచిన విద్యార్థినిలను అయన వ్యక్తిగతంగా కలిశారు. వసతి గృహంలోనికి కోతులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని విలేకరులకు తెలిపారు. విద్యార్థిని లకు రక్షణగా అదనంగా ఇరువురు సిబ్బందిని వసతి గృహంలో నియమించమన్నారు. మరొకవైపు విద్యార్థినిలకు కోతుల నుంచి రక్షణ కల్పించాలని రావికమతం పంచాయతీ, ఎండిఓ, చోడవరం ఫారెస్ట్ రేంజర్, నర్సీపట్నం డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి, జిల్లా పంచాయతీ అధికారులకు లికిత పూర్వకమైన వినతి పత్రం అందజేశామన్నారు..

## బియ్యంతో పాటు పంచదార అందించాలి..



**నరసన్నపేట, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని రేషన్ దుకాణాలలో ప్రజలకు అందవలసిన నిత్యవసర సరుకులు సరఫరాలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బియ్యంతో పాటు అందించవలసిన పంచదార ఈనెల రేషన్ డిపోల ద్వారా అందలేదని వైయస్సార్సీపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంకుపల్లి లోకనాథ్ శర్మ అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జగన్ ప్రభుత్వ పాలనలో ఇంటింటికి నిత్యవసర సరుకులు అందించే విధానం ఉండేదని, దానికి తిలోదకాలు ఇచ్చిన కూటమి సర్కార్ ప్రజలకు సరుకులు సరఫరా లో కూడా అన్యాయం చేస్తుందని ఆయన అన్నారు. రేషన్ డిపోలలో బియ్యంతో పాటు పంచదార, కందిపప్పు ఒకేసారి అందజేసేవారు కానీ ప్రస్తుతం నరసన్నపేట పట్టణంలో ఒకటి రెండు డిపోలో మాత్రం పంచదార ఇస్తున్నారు. అన్ని డిపోలలో పంచదార, కందిపప్పు ఎందుకు అందరం లేదో అధికారులు సమాధానం చెప్పాలని, ఈ సమస్యపై సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ పరిశీలించాలని సూచించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో, రేషన్ డీలర్లు కూడా లబ్ధిదారులకు సరైన సమాధానం ఇవ్వడంలేదని, ఇంతటి నిర్లక్ష్యం గతంలో ఎన్నడో చూడలేదని స్థానిక ప్రజలు అంటున్నారని బంకుపల్లి లోకనాథం అన్నారు.

## సి,డి గ్రేడ్ విద్యార్థులకు రాయడం, చదవడం తప్పనిసరి...



**నరసన్నపేట, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన జి ఎఫ్ ఎల్ ఎన్ సర్వేలో గుర్తించిన సి,డి గ్రేడ్ విద్యార్థులకు తప్పనిసరిగా రాయడం చదవడం నేర్పించాలని ఎంఈఓ లో ఉప్పాడ శాంతారావు పేడాడ దాల్నాయుడు సూచించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులకు జి ఎఫ్ ఎల్ ఎన్ సర్వేలో సి,డి గ్రేడ్ పిల్లల కు 75 రోజుల యాక్షన్ ప్లాన్లు ప్రకారం చదవడం, రాయడం,గణిత ప్రక్రియలు చేయడం వంటివి. తెలుగు ఇంగ్లీషు, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ప్రతి పాఠశాలలో ప్రతిరోజు మధ్యాహ్న సమయంలో జి ఎఫ్ ఎల్ ఎన్ కోసం ప్రత్యేక క్లాసులను నిర్వహించాలని ఎంఈఓలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మామిడి శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు



**ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలోని రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎల్ఎన్పేట జంక్షన్, వైయస్సార్ విగ్రహం వద్ద మండల వైకాపా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కలసి కేక్ కట్ చేసి శ్రీకాంత్ పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టి పలువురుకు స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కిలారి త్రినాధులు,సీనియర్ వైకాపా నాయకులు కిలారి వెంకటరమణ, శివ్వాల షణ్ముఖరావు,గేదెల విశ్వేశ్వరరావు, కాగితాపల్లి అర్జునరావు, శ్రీను పండా,కె.మోహనరావు, దుర్గారావు,కోటిపల్లి జగన్నాధం,నర్సింహులు,గోవిందరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ ఆవిష్కరణ



**నరసన్నపేట, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో, నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత రూపొందించబడిన యుటిఎఫ్ ఎస్ ఎస్ సి మోడల్ టెస్ట్ పేపర్స్ ను నరసన్నపేట ఎంఆర్సి కేంద్రం లో ఎంఈఓ ఉప్పాడ శాంతారావు, ఎంఈఓ 2 దాలినాయుడు గార్ల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠరావు మాట్లాడుతూ యుటిఎఫ్ అంటే ఉద్యమాలు, పోరాటాలే కాదు సామాజిక స్పృహ కలిగి అకాడమిక్ సైడ్ నుండి ప్రతి సంవత్సరం నిష్ణాతులైన ఉపాధ్యాయులు చేత ముద్రించబడ్డ టెస్ట్ పేపర్లు 10వ తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలియజేశారు. ప్రతి సబ్జెక్ట్ నుండి 75 నుండి 80 మార్కులు తెచ్చుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూషణరావు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నక్క అప్పన్న, జగదీష్ కోశాధికారి పూతి. క్రిష్ణారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దమయంతి, సీనియర్ నాయకులు కుంచి. ఆదినారాయణ, మెండ. వైకుంఠరావు , శ్యాం తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- మండల విద్యాశాఖ అధికారి డి. గోవిందరావు**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** 2025-26 విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి-2 డి. గోవిందరావు అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు అమలవుతున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మండలంలోని జర్జంగి, హరిశ్చంద్ర పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి మునుపటి రికార్డులు అధిగమించాలని, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులకు లక్ష్యాలను నిర్దేశించారు. దీనిలో భాగంగా జర్జంగిలో ఆరుగురు, హరిశ్చంద్ర పురంలో ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక అవుతామని ఎంఈఓ కు మాటిచ్చారు. అలాగే ఆరు నుండి తొమ్మిది తరగతుల విద్యార్థులకు ఆంగ్లం, సైన్స్, గణిత సబ్జెక్టుల బేసిక్ నాలెడ్జ్ గూర్చి అమలవుతున్న విద్యాశక్తి తీరుపై ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయులు జి. ధర్మారావు, ఎన్. లక్ష్మణరావు ఉన్నారు.

## ప్రజలకు అండగా సీపీ నెంబర్..

**- తన కుమారుడు ఆత్మహత్య కు పాల్పడ్డాతున్నాడని నెల్లూరు తల్లి సీపీకి ఫోన్**

**- వెంటనే అప్రమత్తమైన ఫోర్త్ టౌన్ పోలీసులు**

**- పోలీసుల స్పందన కు బాధితుడు తల్లి కృతజ్ఞతలు**





**విశాఖ క్రైం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖ కైలాసపురం వద్ద నివాసం ఉంటున్న ఒక వ్యక్తి కుటుంబ కలహాల వలన ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు నెల్లూరు జిల్లా నుంచి అతని తల్లి నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ప్రజలకు ఇచ్చిన ఫోన్ నెంబరుకు కాల్ చేసి సహాయం కోరింది,దీనితో సిపి తక్షణం స్పందించి నాల్గవ పట్టణ సిఐ ఉమాకాంత్ కు అప్రమత్తం చేయడంతో, వెంటనే సదరు వ్యక్తి యొక్క టవర్ లొకేషన్ ఆధారంగా అతని వద్దకు చేరుకొని, చేతిపై కత్తితో కోసుకుంటున్న వ్యక్తి గుర్తించి, హుటాహుటిన దగ్గరలో గల పోర్ట్ హాస్పిటల్ కు తరలించి, తక్షణమే చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.సదరు వ్యక్తికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఫోన్ చేయగానే వెంటనే స్పందించి తన కుమారుడి ప్రాణాలు కాపాడినందుకు సిపి మరియు నాల్గవ పట్టణ పోలీసులకు సదరు వ్యక్తి తల్లి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీపీ సేవలు భేష్..

**- హిట్ అండ్ రన్ కేసుల్లో రూ.82 లక్షల రూపాయలు పరిహారం**

**- బాధితులకు తోడుగా సీపీ సేవ**



**విశాఖ క్రైం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేయడం జరుగుతుందని విశాఖ పోలీసులు తెలిపారు. ఈ సహాయక కేంద్రం తీసుకున్న చర్యల ఫలితంగా, గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో హిట్ అండ్ రన్ కేసులో ఇటీవల చనిపోయిన పెద్దింటి లక్ష్మీనారాయణ భార్య అయిన పెద్దింటి రంగమ్మ రెండు లక్షల రూపాయలు ఆమె యొక్క బ్యాంకు ఖాతా కు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఇంతవరకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హిట్ అండ్ రన్ కేసుల్లో 101 మంది బాధితులకు మొత్తం రూ.82 లక్షల రూపాయలు పరిహారం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో , పరిహారం కోసం, ఎవరైనా సహాయం కొరకు, రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రంలో గాని , లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదించాలని . సూచించారు.బాధితులకు అండగా సేవలు చేస్తున్న సీపీ పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చినపాచిల హైస్కూల్లో ఘనంగా భారతీయ భాష ఉత్సవం




**రావికమతం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో చిన పాచిల హైస్కూల్లో గురువారం భారతీయ భాష ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు బహుభాషా నైపుణ్యం పెంపొందించుకోవాలని కోరారు. భారతీయ భాషలు అన్నింటిని గౌరవించాలని సూచించారు. మహాకవి సుబ్రమణ్య భారతి జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. అనంతరం వివిధ భాషలపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించారు.

# స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**: వైద్యాధికారిణి సురేఖ**




**రావికమతం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** స్క్రబ్ టైఫాస్ వ్యాధి పట్ల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని సురేఖ కోరారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చీమలపాడు పంచాయతీ చలిసింగంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా స్క్రబ్ టైపస్ వ్యాధి చాప కింద నీరుల వ్యాప్తి చెందుతుందన్నారు. తీవ్రమైన తలనొప్పి, జ్వరము, ఒంటిపై దద్దుర్లు ఈ వ్యాధి లక్షణాలని తెలిపారు. ఇటువంటి లక్షణాలున్న గిరిజనులు తక్షణం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణదే పూర్తిగా నయమయ్యే వరకు ప్రభుత్వం చికిత్స అందజేస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన 50 మందికి చికిత్స అందజేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రాంబిల్లిలో సోలార్ కంపెనీ

**అచ్చుతాపురం, డీసంబర్ 11, మేజర్‌న్యూస్:** దేశంలో తొలి ఇంటిగ్రేటెడ్ సోలార్ ఇన్‌గాట్ అండ్ వేఫర్ తయారీ పరిశ్రమ అనకాపల్లి జిల్లా, యలమంచిలి నియోజకవర్గం, రాంబిల్లిలో ఏర్పాటు కానుంది. ఎనర్జీ గ్లోబల్ పీఎల్‌సీ' అనే సంస్థ రూ.3,999 కోట్లతో రాంబిల్లిలో ఇంటిగ్రేటెడ్ ప్లాంటు ఏర్పాటుకు ముందుకువచ్చింది. ఆరు గిగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటుచేసే ఈ ప్లాంటు కోసం రాంబిల్లిలో 130 నుంచి 140 ఎకరాలు కావాలని కోరింది. నిర్మాణాన్ని 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని, వాణిజ్య కార్యకలాపాలను 2028 జనవరికి ప్రారంభిస్తామని సంస్థ పేర్కొంది. దీంతో పాటు రెండు గిగావాట్ల హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టు, 300 కీటీపీఏ సామర్థ్యంతో గ్రీన్ అమ్మోనియా ప్లాంటు, ఐదు గిగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ప్రాజెక్టులు (విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్) ఏర్పాటుచేస్తుంది. వీటన్నింటికీ కలిపి రూ.82 వేల కోట్లు పెట్టుబడి పెడతామని ఇటీవల జరిగిన సీఐఐ పెట్టుబడిదారుల సదస్సులో ఒప్పందం చేసిందని తెలిసింది. వీటిని నడపడానికి రోజుకు 95 మెగావాట్ల నిరంతర విద్యుత్, రోజుకు పది మిలియన్ లీటర్ల నీరు అవసరమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.



# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- ఎస్ఐ వి. సత్యనారాయణ**




**దేవరాపల్లి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని దేవరాపల్లి ఎస్సై వి.సత్యనారాయణ విద్యార్థులను కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా గురువారం దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి విద్యా సంస్థల్లోనూ మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన కేవలం ఆరోగ్యమే కాక, కుటుంబ జీవితం, చదువు, భవిష్యత్తు కూడా పూర్తిగా దెబ్బతింటాయని వివరించారు. విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1, పాఠశాల ప్రధానోపాధ్యాయుని సిహెచ్. ఉమ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోడిపందాలు ఆడుతున్న ముగ్గురు అరెస్టు



రావికమతం డిసెంబర్ 11 మేజర్ న్యూస్ : కోడిపందాలు ఆడుతున్న ముగ్గురుని అరెస్ట్ చేసామని రావికమతం ఎస్ఐ రఘువర్మ గురువారం సాయంత్రం తెలిపారు. మండలంలో గుడ్డిప భూలోకమ్మ అమ్మవారి పండగ సందర్భంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు తమ సిబ్బంది గ్రామం శివారు ప్రాంతాల్లో జల్లెడ పట్టమన్నారు. ఈ మేరకు కోడిపందాలు ఆడుతూ ముగ్గురు పట్టు బడ్డారని తెలిపారు. వీరి వద్ద నుంచి మూడు కోడలు 1650 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని వివరించారు

గరిసింగిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

దేవరాపల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ : మండలంలోని గరిశింగి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, జడ్పీటీసీ కర్రి సత్యం భూమి పూజ చేశారు. మండల పరిషత్ నిధుల నుండి ఈ సీసీ రోడ్డు జరుగుతుందని వారు తెలిపారు. గ్రామ సర్పంచ్ రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పీవీఎస్ఎన్ రాజుకు శుభాకాంక్షలు తెలిపిన చిన్న




**రావికమతం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజకవర్గ జనసేన కన్వీనర్ పి వి ఎస్ ఎన్ రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు మండల బిజెపి అధ్యక్షుడు గూటాల చిన్న శుభాకాంక్షలు తెలియజేశారు పుట్టినరోజు సందర్భంగా. కొత్తకోట సాంఘిక సంక్షేమ వసతిగృహం విద్యార్థులతో ముచ్చటించేందుకు గురువారం రాజు వెళ్లారు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గుటాల చిన్న హాస్టల్ కి వెళ్లి రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో మరిన్ని మెరుగైన పదవులు అలంకరించాలని, ప్రజా సేవలో మరింత నిమగ్నం కావాలని ఆశాభవం వ్యక్తం చేశారు.

# కొత్తపెంటలో 55 మందికి కంటి వైద్య పరీక్షలు



**దేవరాపల్లి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపెంట గ్రామంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో 55 మంది రోగులకు కంటి పరీక్షలు చేశారు. ఎనిమిది మంది రోగులకు శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. 13 మంది రోగులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శివకుమార్, ఆప్తమాలజిస్టు హిమజ, శివశంకర్, విజన్ టెక్నీషియన్లు శ్రావ్య, రామలక్ష్మి, రాజీ, ఫీల్డ్ అసిస్టెంట్లు సంతోషి,భూపతి, వాసవి క్లబ్ సభ్యులు వరిగాల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న అభిమానులను పరామర్శించిన కొణతాల



అనకాపల్లి ప్రతినిధి,డిసెంబర్ 11, మేజర్ న్యూస్: తన అభిమానులను కుటుంబ సభ్యులుగా భావించి వారి మంచి చెడ్డలు చూస్తున్న ఎమ్మెల్యే కొణతాల మరో మారు తన అభిమానులకు అనారోగ్యంగా ఉందని తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి పలకరించి యోగక్షేమాలు కనుక్కున్నారు. గురువారం మండలంలో గల కూండ్రం గ్రామం అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చికూర రాము ని మరియు వడ్డాది గ్రామంలో కొణతాల శ్రేయోభిలాషి అడపా నర్సింగ్ మూర్తి ని ఇరువురు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ వారి స్వగృహంల నందు ఇరువురినీ పరామర్శించి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.. ఈ సందర్భంగా అనారోగ్యంతో ఉన్నవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# రోడ్డు విస్తరణ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, జోన్-8 పరిధిలోగల మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణలలో భాగంగా వేపగుంట నుండి పినగాడి రోడ్డు తో పాటు జుత్తాడ రోడ్డు లను విస్తరించేందుకు ప్రతిపాదించిన రోడ్ల విస్తరణ వివరాలను త్వరితగతిన ప్రణాళికాయుతంగా సిద్ధం చేసి నివేదించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు, చీఫ్ సిటీ ప్లానర్ ను ఆదేశించారు. గురువారం ఆయన 8వ జోన్ లోని వేపగుంట నుండి పినగాడి, వేపగుంట నుండి జుత్తాడ వెళ్లే మార్గాలను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ వేపగుంట నుండి జుత్తాడ వెళ్లే ప్రతిపాదిత రోడ్డు సుమారు 6.15 కిలోమీటర్లు 80 అడుగుల రోడ్డు విస్తరణకు, వేపగుంట నుండి పినగాడి రోడ్డులో ప్రతిపాదిత రోడ్డు వేపగుంట నుండి 3.9 కిలోమీటర్లు మేర 20 అడుగుల రోడ్డు నుండి 60 అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టేందుకు అవసరమయ్యే చర్యలు, ప్రణాళికలతో కార్యాచరణకు సిద్ధం చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన ఆయా మార్గాల విస్తరణలకు సంబంధించిన రోడ్డు మ్యాప్ లను పరిశీలించి, వేపగుంట నుండి జుత్తాడ రోడ్డుకు సంబంధించి వి ఎం ఆర్ డి ఏ, దేవస్థానం, ఫారెస్ట్, వారికి సంబంధించిన భూములు ఉన్నాయని వారందరికీ రోడ్డు విస్తరణకు సంబంధించిన కార్యచరణ చేపట్టేందుకు ఇప్పటికే ప్రతిపాదిత లేఖలను పంపించడం జరిగిందని, మిగిలిన మార్గంలో జిరాయితీ భూమి ఎంతవరకు ఎఫెక్ట్ అవుతుందో సర్వే చేసి నివేదిక త్వరితగతిన సమర్పించాలని, అలాగే వేపగుంట నుండి పినగాడి వెళ్లే మార్గంలో సుమారు 3.9 కిలోమీటర్లు 60 అడుగులు రోడ్డు విస్తరణకు గాను 2.5 కిలోమీటర్లు ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని, మిగిలిన 1.4 కిలోమీటర్లు ఆర్డిఓ వారికి నివేదిక పంపించడం జరిగిందని, ఆ నివేదిక వచ్చిన వెంటనే పనులు ప్రారంభించాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె.శ్రీనివాసరావు, డిసిపి రామ్మోహన్, ఏసిపి రామలింగేశ్వర రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్, టౌన్ సర్వేయర్లులు, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ కాలేజీట్ బ్యాట్మెంటిన్ పోటీలు ప్రారంభించిన

## - ఏ యూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఏ యూ ఇంటర్ కాలేజీట్ బ్యాట్మెంటిన్ పోటీలును ఏ యూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ గురువారం ప్రారంభించారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం న్యూ జిమ్నజియం లో ఇంటర్ కాలిజియట్ పురుషులు, మహిళలు ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక కు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహహన్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని క్రికెట్ పోటీలు త్వరలో నిరవహిస్తామని తెలిపారు. విద్యార్థుల కు ప్రాక్టికల్ పరిక్ష లు ఉన్నందున క్రికెట్ పోటీలు




వాయిదా వేసామన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ లక్షిణరెడ్డి, పి. ఈ టీ శివ, ఏ యూ గెస్ట్ ఫాకలిటి డాక్టర్ దిలీప్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్కో చట్టంపై గీతం ఎన్ఎస్ఎస్ అవగాహన కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** ల్కెంగిక వేధింపుల నుంచి బాలలను సంరక్షించే ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోస్కో) చట్టంపై నగరంలోని పాఠశాలల విద్యార్థులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) మరియు గీతం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రుషికొండ సమీపంలోని వాడపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి న్యాయ కళాశాల డైరక్టర్ డాక్టర్ సి.హెచ్.లక్ష్మణరావు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె.ప్రతిమ హజరై పోస్కో చట్టం బాలలను ల్కెంగింక వేదింపుల నుంచి ఎలా సంరక్షిస్తుందో వివరించారు. మంచి స్పర్స, చెడు స్పర్స మధ్య తేడాను ఎలా గుర్తించాలో వివరించారు. గీతం న్యాయ సలహ కేంద్రం సభ్యులు బాలలకు పలు ఆత్మ రక్షణ విధానాలను తెలియజేశారు. అపరిచిత వ్యక్తుల నుంచే కాక బాగా పరిచయం ఉన్న వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెల్లాలని సూచించారు. ఈ సందర్భంగా గీతం ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లలిత, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా : డిపి రాజు



**అనందపురం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా బిజెపి పార్టీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గొట్టిపల్లి పంచాయతీకి చెందిన డి పి జె ఎస్ వి రత్నం ( డిపి రాజు) నియమితులయ్యారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుఎం ఎం ఎన్ పరశు రామ రాజు ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పొట్నూరు వెంకట కృష్ణారావు విశాఖ జిల్లా కిసాన్ మోర్చా పదాధికారులకు నియామక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా డిపి రాజును నియమించారు. పార్టీలోకి అనతి కాలంలోనే వచ్చిన డిపి రాజుమండల ప్రధాన కార్యదర్శిగా చురుకైన పాత్రను వహించడంతో జిల్లా కిసాన్ మోర్చా కమిటీలో చోటు దక్కించుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే సొంత్యము నీల కుండీలకు చెందిన రెడ్డెంగోవిందరావును కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా, ఎల్.వి పాలెం పంచాయతీకి చెందిన డి.వి.ఎస్.భాస్కర్ వర్మను కిసాన్ మోర్చా కార్యదర్శిగా నియమించారు. జిల్లా కిసాన్ మోర్చా కమిటీలో తమకు కల్పించినందుకు జిల్లా అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురామ రాజు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పొట్నూరు వెంకటకృష్ణారావుకు మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాదరావు పట్నాయక్ లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీ ఎం పర్యటన ప్రాంతాలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం విచ్చేయుచున్న సందర్భంగా జీవీఎంసీ చేపడుతున్న అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, సీఎం పర్యటన ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం విశాఖపట్నంలో కాగ్నిజెంట్ క్యాంపస్ కు భూమి పూజ, విశాఖపట్నం ఎకనామిక్ రీజన్ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమీక్ష ను నిర్వహించేందుకు నగరానికి వస్తున్నందున నగరంలోని రుషికొండ ప్రాంతంలోని హిల్ 2, 3, 4 లతోపాటు ఎ 1 గ్రాండ్ తదితర ప్రాంతాలలో చేపడుతున్న పారిశుద్ధ్యం, పరిశుభ్రత ఏర్పాటు, పచ్చదనం,సెంటర్ మీడియన్ సుందరీకరణ మొదలైన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ శుక్రవారం కాగ్నిజెంట్ క్యాంపస్ కు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ నగరానికి వస్తున్నందున ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి వెనువెంటనే వ్యర్థాలను తొలగించి నగరాన్ని పరిశుభ్రపరచాలని, రోడ్డు మార్జన్లలో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాలని, ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయు ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు వేగవంతం చేసి ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ఆకర్షణీయంగా మొక్కలకు ట్రిమ్మింగ్ చేయాలని, విద్యుత్తు లైట్లు ఏర్పాటుతో పాటు రోడ్లపై గుంతల లేకుండా పనులను పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ ఇప్పినాయుడును ఆదేశించారు. రుషికొండ ప్రాంతంలోని కాగ్నిజెంట్ కు శంకుస్థాపన చేసే హిల్ నెంబర్ 4 పరిసర ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ఎ 1 గ్రాండ్ లో విశాఖపట్నం ఎకనామిక్ రీజినల్ అభివృద్ధి పనులపై సమీక్ష ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నందున ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ్యం తో పాటు రోడ్లు, పచ్చదనం, లైటింగ్ మొదలైన పనుల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సహాయ వైద్యాధికారి సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎల్ రాజా రవికుమార్, ఏపీఐఐసీ ప్రతినిధులు ఇతర జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పారా బాడ్మింటన్ ప్లేయర్ ని అభినందించి రైల్వే డివిజనల్ మేనేజర్



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని గుంటూరులో సాప్ నిర్వహించిన పారా రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి 3 గోల్డ్ మెడల్స్ సాధించిన విజయనగరం జిల్లాకు డీజిల్ లోకో షెడ్ కు చెందిన యాళ్ళ సత్తిబాబు అంతర్జాతీయ పారా క్రీడాకారుడు ని అభినందించిన రైల్వే డివిజనల్ మేనేజర్ లలిత్ బోహ్రా వాల్తేరు స్పోర్ట్స్ ఆఫీసర్ హరనాథ్ మోపురి వాల్తేరు స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి ధ్యాన్ చంద్ అవార్డీ నగిశెట్టి ఉష పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభా వంతులుగా రాణించాలి

### - ఏ యూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** క్రీడల్లో ప్రతిభా వంతులుగా రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలిని ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం ఏయూ వ్యాయామ విద్యా విభాగం క్రీడా మైధానంలో ఇంటర్ కాలిజియట్ పురుషులు, మహిళలు అథ్లెటిక్స్, యూనివర్శిటి ఎంపిక పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా కారులను అభినందించారు. ఇటీవల జరిగిన పోటీలను క్రికెట్ పోటీలు శతాబ్ది ఉత్సవాలు ప్రారంభించామని ఈసందర్భంగా క్రీడాకారులు ఎంతో సంతోషం తెలియజేసారన్నా రు. క్రీడాకారులు యూనివర్శిటి లో కూడా ప్రతిభావంతులుగా రాణించాలన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహహన్ మాట్లాడుతూ అల్ ఇండియా యూనివర్శిటి, ఖేలో ఇండియా యూనివర్శిటి పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్ ఈ ఏడాది ఆంధ్రాయూనివర్శిటికి క్రీడాకారులు తీసుకువచ్చారన్నారు. క్రీడాకారులు శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ సూచనలు మేరకు ఇంటర్ కాలేజీయట్ క్రీడాకారులకు అందరికీ మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అథ్లెటిక్స్ పోటీలకు పురుషులు, మహిళలు విభాగంలో 60 కిపైగా కళాశాలలు క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.గత ఏడాది అల్ ఇండియా యూనివర్సిటీ బ్యాడ్మింటెన్ లో కూడా ద్వితీయ స్థానం సాదించినట్లు తెలిపారు. ఏయూ అధికార్లు క్రీడాకారు లకు మంచి సపోర్టు చేసి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతిభ గల క్రీడాకాకులకు క్యాష్ అవార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ లక్షిణరెడ్డి, లెక్చరర్ డాక్టర్ గౌరీ శంకర్, పి. డి రవి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వేణు గోపాల్, డాక్టర్ జయలక్ష్మి, పి. ఈ టీ శివ, ఏ యూ గెస్ట్ ఫాకలిటి డాక్టర్ దిలీప్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

### - 38.57 లక్షల వ్యయం తో నిర్మించిన దివిస్ కంపెనీ యాజమాన్యం



**అనందపురం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో పశువైద్యశాలలు భీమిలి శాసనసభ్యులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఇక్కడ ఉన్నటువంటి పురాతన భవనాన్ని పూర్తిగా తొలగించి నూతన భవనా న్ని ప్రారంభించుటకు కసరత్తు మొదలుపెట్టారు. అందుకు దివిస్ సంస్థ యజమాన్యం ముందుకొచ్చి 38 లక్షల 57 వేల రూపాయలతో అన్ని వసతులతో నూతన భవనాన్ని ప్రారంభించింది. మండల కేంద్రంలో చుట్టుపక్క గ్రామాలకు ఈ పశు వైద్యశాల రైతులకుఎంతగానో ఉపయోగపడుతుందని శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. అలాగే నూతన భవనాన్ని నిర్మించిన దివిస్ సంస్థ జిఎం వైఎస్ కోటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పశు గ్రామీణ అభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు , భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, చిక్కాల విజయబాబు లోడగల రాజేశ్వరి రమణ, సర్పంచ్.ఆర్ బి నాయుడు, బమ్మిడి ఉమా, రౌతు వెంకట్రావు,లోడగల వెంకట్రావు, పిఎసిఎస్ చైర్మన్లు గండ్రెడ్డి సోంబాబు, పిఎసి చైర్మన్లు పాండ్రంకి అప్పలరాజు,రౌతు నాగరాజు, దివిస్ జనరల్ మేనేజర్ వైయస్ కోటేశ్వరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ పి జగదీష్, సి ఎస్ ఆర్ మేనేజర్ సురేష్, జెడి శంకర్రావు, డిడి చంద్రశేఖర్, పశు వైద్యాధికారులు సంతోష్, అశ్విని, శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో క్రీడలు ముఖ్య భూమిక క్రీడాభారతి కార్యదర్శి ప్రసాద్ మహంకార్



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** దేశ నిర్మాణంలో క్రీడలు ముఖ్య భూమిక పోషిస్తాయని క్రీడా భారతి జాతీయ కార్యదర్శి ప్రసాద్ మహంకార్ అన్నారు. క్రీడల ద్వారానే నవ సమాజ స్థాపన అవుతుందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ క్రీడా పాలన బిల్లు - డోపింగ్ వ్యతిరేక సవరణ బిల్లు అంశంపై ఆంధ్ర విశ్వ కళా పరిషత్ కెమిస్ట్రీ ప్రయోగశాల మందిరంలో క్రీడా భారతి రాష్ట్ర శాఖ, విశాఖ విభాగం గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2025 ఆగస్టు నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుపై క్రీడా నిపుణులు, క్రీడాకారులు అనుబంధ విభాగాల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. పోర్టు సిటీ విశాఖపట్నంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. క్రీడల ద్వారా స్థాపన సాధ్యపడుతుందని ప్రసాద్ స్పష్టం చేశారు. క్రీడా భారతి రాష్ట్ర అధ్యక్షులు, ఒలింపియన్ ఎం.వి. మాణిక్యాలు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పటిష్టమైన వ్యవస్థ ఉన్నప్పుడే క్రీడాకారులు తయారు అవుతారని అన్నారు. పాఠశాల స్థాయిలో వ్యాయామ విద్యను తప్పని సరిగా అమలు చేయాలని ఆయన కోరారు. ద్రోణాచార్య పురస్కార గ్రహీత ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ వ్యాయామ విద్య, క్రీడారంగం రెండూ ఒక తాటి మీద తీసుకొచ్చినప్పుడే అత్యుత్తమమైన క్రీడాకారులు తయారు అవుతారని చెప్పారు. లోపాలను సరి చేసుకుని ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో ఈ బిల్లును ప్రవేశపెట్టిందని తెలిపారు. దీనిని కచ్చితంగా అమలు చేసే విధంగా క్రీడా సంఘాలు, అధికారులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఆత్మీయ అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ జి. జనార్ధనరావు మాట్లాడుతూ చాలా కాలం తర్వాత కేంద్ర ప్రభుత్వం క్రీడా పాలన బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో క్రీడా వ్యవస్థ పటిష్టతకు ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్జున అవార్డు గ్రహీత ఎన్ . లక్ష్మి మాట్లాడుతూ నేటి తరానికి ఈ క్రీడా బిల్లు ఎంతగానో ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. అర్జున అవార్డు సీరం జయరాం మాట్లాడుతూ క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేయవలసిన అవసరం ఉందని అన్నారు. క్షేత్ర స్థాయి నుండి ఇది అమలు చేయడం ద్వారా క్రీడాకారులకు డైట్ సమస్య రాదని ఆయన పేర్కొన్నారు. ద్రోణాచార్య పురస్కార గ్రహీత ఐ.. వెంకటేశ్వర రావు ఈ బిల్లును స్వాగతించారు. శాప్ డైరెక్టర్, డబల్ ఒలింపియన్ ఈ. రజిని మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో నూతన క్రీడా పాలనా బిల్లును తీసుకువచ్చిందని అన్నారు. దీనిని అమలు చేయడం ద్వారా 2036 లో మన దేశంలో జరిగే ఒలింపిక్స్ కు ఉత్తమమైన క్రీడాకారులను ఎంపిక చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆత్మీయ అతిథిగా హాజరైన ఆంధ్ర విశ్వ కళా పరిషత్ వ్యాయామ క్రీడా విభాగం కార్యదర్శి ఆచార్య ఎన్. విజయ మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ క్రీడా పాలన బిల్లులో చిన్న లోపాలను సవరించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నాగనబోయిన నాగేశ్వరరావు వ్యాఖ్యతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత ఎన్. ఉషా, ది ఒలింపిక్ అసోసియేషన్ విశాఖపట్నం కార్యదర్శి కంచరాన సూర్య నారాయణ ప్రియ అతిథులుగా హాజరయ్యారు. క్రీడా భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వేణుగోపాలరావు, సిహెచ్. ప్రసాద్ రాజు, సహాయ కార్యదర్శులు పి .గణేష్, ఎం. సురేంద్ర రెడ్డి విశాఖపట్నం విభాగం కార్యదర్శి ఆర్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన నగరానికి చెందిన క్రీడాకారుల తల్లిదండ్రులను క్రీడాభారతి ఘనంగా సత్కరించింది. సత్కారం పొందిన వారిలో ఒలింపియన్, అథ్లెట్ జ్యోతి ఎర్రాజీ, పోతనపల్లి యశ్విత, క్రికెటర్ శబ్నం, వాలీబాల్ నందమూరి మౌర్య, స్కేటింగ్ ఆకుల సాయి సంహిత పిల్లా హరి కమల్ నాయుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాలకు చెందిన ప్రతినిధులు నాగేశ్వరరావు, లక్ష్మణ్ దేవ్, అప్పన్న రెడ్డి, ఏయూ క్రీడా విభాగం అధిపతి ఆచార్య పల్లవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అనాధ పిల్లలకు ఇనార్బిట్ కేర్స్ మద్దతుతో విద్యా పోషణ ఆరోగ్యం స్పోర్ట్స్ ఫర్ అవేర్‌నెస్




**అక్కయ్యపాలెం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** భారత్-దక్షిణాఫ్రికా పురుషుల వన్డే సిరీస్‌లో భాగంగా మూడో వన్డే కోసం నగరం ఉత్సాహంతో నిండిపోయింది. ఈ సందర్భంగా, నగరంలో తొలి అడుగుపెడుతున్న ఇనార్బిట్ మాల్ విశాఖపట్టణం, తన పరిమాణం, మానవతా స్ఫూర్తి మరియు సమాజానికి అంకితభావాన్ని ప్రతిబింబించే విధంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇనార్బిట్ కేర్స్ భాగంగా, ఇనార్బిట్ మాల్ విద్య, పోషణ, ఆరోగ్యం, పర్యావరణ సుస్థిరత, గ్రామ-నగర సమాజాభివృద్ధి వంటి విభాగాల్లో దీర్ఘకాలిక కార్యక్రమాల ద్వారా పిల్లలు, యువత జీవితాలపై ప్రభావం చూపుతున్న నిర్మాణ్ ఆర్గనైజేషన్‌కు మద్దతు అందించింది. ఈ కార్యక్రమం కింద, నిర్మాణ్ ఆర్గనైజేషన్ 100 మంది వెనుకబడిన వర్గాల చిన్నారులకు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఏ సి ఏ - వి డి సి ఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన భారత్-దక్షిణాఫ్రికా మూడో ఓ డి ఐ ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని కల్పించింది. ఈ అనుభవం వారి ఎదుగుదల ప్రయాణంలో ఆనందం, ప్రేరణ మరియు ఉత్సాహాన్ని నింపింది. ఇనార్బిట్ మాల్ బ్రాండ్ కలర్ మరియు భారత క్రికెట్ జట్టు జెర్సీకి ప్రతీకగా నీలిరంగు దుస్తులు ధరించిన ఈ చిన్నారులు "ఫ్యాన్స్ ఇన్ బ్లూ"గా స్టేడియంలో సందడి చేశారు. వీరిలో చాలామందికి ఇది తొలి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష అనుభవంబీ వారికి ఇది మరచిపోలేని, జీవితాంతం గుర్తుండిపోయే ఓ గొప్ప అనుభూతిగా మారింది సమాజంతో కలిసి ఎదుగుతున్న ఇనార్బిట్ మాల్ విశ్వసించే మూల సిద్ధాంతం ు "అర్థవంతమైన అనుభవాలు శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తాయి." ఈ మేలిమి ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేయబడింది. ఈ సందర్భంగా, ఇనార్బిట్ మాల్స్ (ఇండియా) ప్రై.లి. చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రోహిత్ గోపాలాని మాట్లాడుతూ "విశాఖపట్టణంలో మా ప్రయాణాన్ని ఒక అర్థవంతమైన మరియు ఆనందభరితమైన కార్యక్రమంతో ప్రారంభించాలనుకున్నాం. క్రికెట్ భారత్‌ను ఏకం చేస్తుందిబీ ఈ రోజు ఈ చిన్నారులు ఒక మ్యాచ్‌ను మాత్రమే చూడటం కాదు, భావోద్వేగం, గర్వం, ఉత్సాహంతో నిండిన ఓ ప్రత్యేక క్షణంలో భాగమవుతున్నారు. నిర్మాణ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు, చైర్‌పర్సన్, గ్లోబల్ సీఈవో మయూర్ పట్నాలా మాట్లాడుతూ: "మా అనాథాశ్రమం పిల్లలు భారత్-దక్షిణాఫ్రికా మ్యాచ్‌ను స్టేడియంలో ప్రత్యక్షంగా చూడడం మా అందరికీ ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. 'ఇనార్బిట్ కేర్స్' మద్దతుతో, స్పోర్ట్స్ ఫర్ అవేర్‌నెస్ కార్యక్రమం ద్వారా ఈ చిన్నారులకు జీవితాంతం గుర్తుండే ఓ కలను అందిస్తున్నాం," అన్నారు.

## స్థల పరిశీలన చేసిన తహసీల్దార్



**సంతబొమ్మాళి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో కొల్లిపాడు పంచాయితీ సుగ్గువానిపేట గ్రామంలో ఇళ్ల పట్టాలు మంజూరు కోసం ప్రభుత్వ స్థలాన్ని తహసీల్దార్ హేమ సుందర్ రావు గురువారం పరిశీలించారు. ఈ పంచాయతీ నుండి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని దరఖాస్తులు రావడంతో తహసీల్దార్ స్పందించారు. స్థలాన్ని పరిశీలించి సర్వేనెంబర్, ఎంత విస్తీర్ణం, ఏ పరిధిలో ఉందో వివరాలను తెలుసుకున్నారు.

## శత శాతం ఫలితాలు సాధించాలి



**మెలియాపుట్టి, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** పదో తరగతి పరీక్షలలో శతశాతం ఫలితాలు సాధించాలని ఎంఈఓ లు. ఎస్ దేవేంద్రరావు, ఎం పద్మనాభరావు అన్నారు.గురువారం మెలియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ నిర్దేశించిన 100 రోజుల ప్రణాళిక అమలు తీరును పర్యవేక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత సాధించుటలో గల మెలకువలు ,చదివే విధానం కోసం తెలియజేశారు. 10వ తరగతిలో శతశాతం ఫలితాలు సాధన కొరకు ఇప్పుడు నుండే కృషి చేయాలని అన్నారు. వందరోజుల పాఠ్యప్రణాళికను చక్కగా అమలుపరచాలని విద్యార్థులందరూ హాజరయ్యేటట్టు చూడాలని తెలియజేశారు. తరచూ గైరు హాజరవుతున్న ముస్లిమ్స్ విద్యార్థులు ఇండ్లకు వెళ్లి తల్లితండ్రులతో మాట్లాడి పాఠశాలకు హాజర అయ్యేలా చూడాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్టడీ హావర్స్ నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, మహాలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# 18న పెన్షన్ అదాలత్

### – ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్. శాంతి ప్రియ



**శ్రీకాకుళం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 18న 'పెన్షన్ అదాలత్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్. శాంతి ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. పింఛనుదారుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం, పదవీ విరమణకు ముందే పింఛను ప్రయోజనాలను మంజూరు చేసే ప్రక్రియపై డీడీఓలు, పీఎస్ఏలకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ అదాలత్ ప్రధాన లక్ష్యమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పింఛనుదారులు, అధికారుల మధ్య దూరం తగ్గి, సమస్యల పరిష్కారానికి ఒక వేదిక లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి వంటి జిల్లాల్లో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతమైందని ఆమె గుర్తుచేశారు. ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు అదాలత్ జరగనుందని పెన్షన్లు, జీపీఎఫ్, అకౌంట్స్ విభాగాల సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పింఛను ప్రపోజల్స్ సరైన సమర్పణపై మార్గనిర్దేశం చేస్తారని, సకాలంలో సరైన పత్రాలతో దరఖాస్తులు సమర్పించడం ద్వారా ఉద్యోగులు పదవీ విరమణ రోజునే పింఛను ప్రయోజనాలు పొందేలా కృషి చేయాలని ఆమె జిల్లా అధికారులను కోరారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులు, పింఛనుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# అతని నేత్రాలు సజీవం



**శ్రీకాకుళం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పి. ఎన్ కాలనీ కి చెందిన బగాది కృష్ణారావు 86సంవత్సరాలు మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. (సత్య, లత, శ్రీనివాస్) వారి కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు గారికి తెలియజేసారు. మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత, ఉమా శంకర్ ల ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ బి.మల్లేశ్వరరావు , ట్రెజరర్ కె.దుర్గా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

## భాషా ఉపాధ్యాయులు, అధ్యాపకులకు వర్క్ షాప్




**శ్రీకాకుళం, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పెద్దపాడు నందు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల జిల్లా సమన్వయ అధికారి వై యశోద లక్ష్మి అధ్యక్షతన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ బోధించే భాషా ఉపాధ్యాయులు, అధ్యాపకులకు వర్క్ షాప్ జరిగినది సమన్వయ అధికారిని శ్రీమతి వై యశోద లక్ష్మి మాట్లాడుతూ బోధనలో సృజనాత్మకతను ఇనుమడింప చేసి ఆస్వాదిస్తూ బోధిస్తే మంచి ఫలితాలు పొందవచ్చునని తెలియజేశారు. అలాగే ఈ వర్కుషాపు లో ఉపాధ్యాయులు క్రియాశీలకంగా పాల్గొని శతశాతం ఉత్తీర్ణత సాధిస్తూ విద్యార్థులందరికి 95% పైబడి మార్కులు వచ్చే విధంగా మంచి మెటీరియల్ని తయారుచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలియజేశారు. కార్యక్రమంనకు విచ్చేసిన స్టేట్ రిసోర్స్ పర్సన్ ఐ. సంతోష్ కుమార్ హిందీ ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు. సబ్జెక్టు ఉపాధ్యాయులందరూ సబ్జెక్టు వారీగా చర్చించుకొని మంచి మెటీరియల్ని రూపొందించారు.డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ అయిన కె. తారకరామారావు ఉపాధ్యాయ అధ్యాపక సిబ్బందికి స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించారు. .ఈ కార్యక్రమమునకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలల ప్రిన్సిపల్స్ ఎస్. పద్మజా , ఎన్.రామకృష్ణ,బుచ్చిరాజు, పేడాడ శ్రీనివాస్ , భాషా అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు హాజరయ్యారు

## జిల్లా కేంద్రంగా 'పలాస'ను ప్రకటించాలి

### – కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి

### – పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ శ్రీధర్



**పలాస, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంగా 'పలాస' ను ప్రకటించాలని పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్, ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గురువారం స్థానిక శివాజీ నగర్ లో గల ఆయన స్వగృహంలో మాట్లాడుతూ ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు పలాసను జిల్లా కేంద్రంగా తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారికంగా ఈ మెయిల్ ద్వారా వారికి విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు.రాష్ట్ర పునర్వ్యవస్థీకరణలో భాగంగా పాత 12 జిల్లాలు 28 జిల్లాలుగా మారాయని, కానీ శ్రీకాకుళం మాత్రమే ఒక్క జిల్లాగా మిగిలిపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు.పలాస,టెక్కలి, ఇచ్ఛాపురం,పాతపట్నం ప్రాంతాలకు అభివృద్ధిలో తీవ్ర అన్యాయం జరిగిందని పరిపాలన అసౌకర్యాలు,యువతకు ఉపాధి అవకాశాల లోపం వంటివి పలాస జిల్లా కేంద్రం గా ప్రకటించి ఆపివేయడం వల్ల ఈ నష్టం మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్రకు సమాన నిధులు,సమాన అభివృద్ధి, సమాన పరిపాలన దక్కాలంటే పలాస ను జిల్లా కేంద్రంగా ప్రకటించడం అత్యవసరమని దువ్వాడ శ్రీధర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## నివాస గృహాలు లేని గిరిజనులను గుర్తించండి

### – ఎమ్మెల్యే హౌసింగ్ అధికారులకు ఆదేశం



**అరకులోయ, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** నివాస గృహాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజనులను గుర్తించాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులను అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఆదేశించారు. అరకులోయలో ఎమ్మెల్యేను గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బాబు నాయక్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలో మంజూరైన గృహాల సంఖ్య,నిర్మాణ దశలో ఉన్న ఇళ్లల వివరాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ ఇల్లులు లేక తలదాచుకోవడానికి అనేక కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తన నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో కనీస నిలువ నీడలేని పేద గిరిజన కుటుంబాలు ఉన్నాయని, అటువంటి కుటుంబాలను గుర్తించి వారికి నూతనంగా పక్కా గృహాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఇల్లులు లేని గిరిజన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రత్యేకంగా సిబ్బందిచే సర్వే నిర్వహించాలని ఎమ్మెల్యే హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ కు సూచించారు.గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బాబు నాయక్ మాట్లాడుతూ అరకులోయ నియోజకవర్గంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం(పి ఎం ఏ వై)కింద 33 వేల గృహాలు మంజూరైనట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈఈ రాజబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ మహిళల టి.టి పోటీల విజేత జైన్ వర్సిటీ



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్‌టెన్నిస్(టి.టి) పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్ పోటీలలో తమిళనాడుకు చెందిన పలు విశ్వవిద్యాలయాల జట్లు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించాయి. ఫైనల్స్‌లో కర్ణాటకకు చెందిన జైన్ విశ్వవిద్యాలయం తమిళనాడుకు చెందిన ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయం పై 3–2 స్కోరుతో విజయం సాధించి సౌత్ జోన్ ఛాంపియన్‌గా నిలిచింది. ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయం ద్వితీయ స్థానంలో నిలిచింది. తమిళనాడుకు చెందిన అన్నా విశ్వవిద్యాలయం మూడువ స్థానంలో, మద్రాస్ విశ్వవిద్యాలయం నాలుగవ స్థానాలలో నిలిచాయి. పోటీలలో విజేతలు జట్లు తెలంగాణా లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఏఐయు అఖిల భారత మహిళల టిటి ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ సభకు గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ముఖ్యఅతిధిగా హజరై విజేతలను అభినందించి పతకాలు అందజేశారు. కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ జి. శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపస్వి, ఎస్.రితేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలలో క్రీడాకారిణులు అత్యున్నత స్థాయి ప్రతిభను కనబరిచారని విశాఖపట్నం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ డి.వి.ఎస్.వై. శర్మ తెలిపారు.